# కర్నూలు | నంద్యాల వార్త

28 అక్టోబర్ 2025 మంగళవారం పేజీలు 4


## అర్జీదారులను పదే పదే తిప్పించకూడదు - జిల్లా కలెక్టర్

**కర్నూలు, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**
అర్జీదారులను పదే పదే తిప్పించకుండా, నిర్దేశిత గడువులోపే నాణ్యతతో అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి అధికారి ప్రతిరోజూ లాగిన్ ఓపెన్ చేసి అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం చూపాలని సూచించారు. అర్జీకి సంబంధించిన వివరాలను స్పష్టంగా, అర్థమయ్యేలా ఎండార్స్‌మెంట్‌లో నమోదు చేసి, వాట్సాప్ ద్వారా అర్జీదారునికి పంపి, ఫోన్ ద్వారా



వివరించాలన్నారు. రీఓపెన్ కేసులు, గడువు దాటిన అర్జీలు లేకుండా చూడాలని ఆమె ఆదేశించారు. పరిష్కరించలేని



సమస్యలయితే అర్జీదారునికి తగిన వివరణ ఇవ్వాలని సూచించారు. అలాగే ఆడిట్ ప్రక్రియను వందశాతం పూర్తి చేయాలని, ముఖ్యమంత్రి వో అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనూరాధ, కొండయ్యతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్.. ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు

**: భారీగా కేసులు నమోదు - ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**
కర్నూలు రోడ్డు ప్రమాదాల నివారణకు కర్నూలు జిల్లా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ .. తనిఖీలను తీవ్రంగా కొనసాగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. 2025 జనవరి నుండి అక్టోబర్ 26 వరకు జరిగిన తనిఖీల్లో – 7,295 డ్రంకెన్ డ్రైవ్ కేసులు, – 14,250 ఓపెన్ డ్రింకింగ్ కేసులు, – 667 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వివరించారు. ఇకపై ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే, కేవలం జరిమానా మాత్రమే కాకుండా నెల రోజుల జైలు శిక్ష విధించేలా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే, మైనర్లు వాహనాలు నడిపినట్లయితే లేదా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడినట్లయితే, ఆ వాహన యజమానులు లేదా తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి, వాహనాలు సీజ్ చేస్తామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.



## కన్నులపండుగా.. లక్షదీపోత్సవం - పుష్కరిణీ హారతి..!



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు27, ప్రభాతవార్త :**
కార్తిక మొదటి సోమవారం సందర్భంగా పుష్కరిణి వద్ద దేవస్థానం లక్షదీపోత్సవం మరియు పుష్కరిణిహారతి నిర్వహించింది. లోక కల్యాణం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

**లక్షదీపోత్సవ:** ఈ దీపోత్సవ కార్యక్రమంలో పుష్కరిణీ ప్రాంగణమంతా కూడా దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**పుష్కరిణి హారతి(దశవిధ–హారతులు):**
సోమవారంనాడు సాయంత్రం గం.6.30ల నుండి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లకు మరియు పుష్కరిణీకి దశవిధ హారతులు శాస్త్రోక్తంగా ఇవ్వబడ్డాయి. కాగా ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్కరిణి వద్దకు వేంచేబు చేయించి విశేషంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లకు, పుష్కరిణికి దశవిధ హారతులను ఇవ్వడం జరిగింది. అనంతరం ఓంకారహారతి, నాగహారతి, త్రిశూలహారతి, నందిహారతి, సింహహారతి, సూర్యహారతి, చంద్రహారతి, కుంభహారతి, నక్షత్రహారతి, కర్పూరహారతులు సమర్పించబడ్డాయి.

**దశహారతులు – దర్శనఫలం:**
ఓంకారహారతి: పరబ్రహ్మ స్వరూపమైన బీజాక్షరమే ఓంకారం. ఈ ఓంకారహారతిని దర్శించడం వలన కష్టాలన్నీ నివారించబడుతాయి. సకల శుభాలు కలుగుతాయి.

**నాగహారతి:** ఈ నాగహారతిని దర్శించడం వలన సర్పదోషాలు తొలగిపోతాయి. సంతానం కలుగుతుంది.

**త్రిశూలహారతి:** ఈత్రిశూలహారతిని దర్శించడం వలన అపమృత్యువు అంటే అకాలమరణం తొలగిపోతుంది. గ్రహదోషాలు నివారించబడుతాయి.

**నందిహారతి:** ఈ నందిహారతిని దర్శించడం వలన భయం, దు:ఖము ఉండవు. ఆనందం, ఉత్సాహం, లబిస్తాయి.

**సింహహారతి:** ఈ సింహహారతిని దర్శించడం వలన శత్రుబాధలు తొలగుతాయి. మనో ధైర్యం కలుగుతుంది.

**సూర్యహారతి:** ఈ సూర్యహారతిని దర్శించడం వలన ఆరోగ్యం చేకూరుతుంది. దీర్ఘాయుష్షు లబిస్తుంది.

**చంద్రహారతి:** ఈ చంద్రహారతి దర్శించడం వలన మనశుద్ధి కలిగి, ఈర్ష్య, అసూయ ద్వేషాలు తొలగిపోతాయి. మానసిక ప్రశాంతత లబిస్తుంది.

**కుంభహారతి:** ఈ కుంభహారతిని దర్శించడం వలన కోరుకున్న కోరికలు నెరవేరుతాయి.



సంపదల కలుగుతాయి.

**నక్షత్రహారతి:** ఈ నక్షత్రహారతిని దర్శించడం వలన జాతక దోషాలు తొలగిపోతాయి, చేపట్టిన పనులలో విజయం లబిస్తుంది.

**కర్పూరహారతి:** కర్పూరహారతిని దర్శించడం వలన పాపాలన్నీ తొలగిపో తాయి. యజ్ఞ ఫలంతో పాటు అష్ట ఐశ్వర్యాలు సిద్దిస్తాయి.





## ప్రజా ఫిర్యాదులపై చట్టపరంగా న్యాయం

**: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**
జిల్లా ప్రజల ఫిర్యాదులను వేగంగా పరిష్కరించి, బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం నిర్వహించారు. కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి మొత్తం 135 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల సమస్యలను స్వయంగా విన్న ఎస్పీ , సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుల్లో ముఖ్యమైనవి. ఫిర్యాదులన్నింటిపై చట్టపరమైన విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయనున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడం పోలీస్ శాఖ ప్రాధాన్య కర్తవ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, సీఐలు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## గ్యాస్ డెలివరీలో.. నిలువుదోపిడి..!

- ఫిర్యాదు చేస్తే వినియోగదారునికి చుక్కలు చూపుతున్న డెలివరీ బాయ్
- రూ.50 లు వసూలు
- గ్రామాలలో వారు అడిగినంత చెల్లించాల్సిందే
- పట్టించుకోని పౌర సరఫరాలశాఖ అధికారులు

**గృహా అవసరాల కోసం ఉపయోగించే గ్యాస్ సరఫరాలో గ్యాస్ డెలివరీ బాయ్స్ వినియోగదారులకు చుక్కలు చూపిస్తూ నిలువు దోపిడి చేస్తున్నారు. వారు అడిగినంత చెల్లించాల్సిందే, ప్రశ్నిస్తే గ్యాస్ డెలివరీలో ఇబ్బందులు సృష్టించి తామేంటో చూపిస్తున్నారు. ఆలూరు నియోజకవర్గంలో గ్యాస్ వినియోగదారుల అవస్థలు ఇవి, ఇంత జరుగుతున్న సంభంధిత పౌర సరఫరాల శాఖ అధికారులు పట్టించుకోక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.**

**ఆలూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త:**
మండలానికి ఆదోని నుండి హెచ్‌పి గ్యాస్, ఆలూరులో భారత్ గ్యాస్ సరఫరా జరుగుతున్నది. దాదాపు నాలుగు లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రభుత్వ బిల్లింగ్ ప్రకారం డెలివరీ చార్జీతో కలిపి రూ.916 వస్తుంది. అయితే డెలివరీ బాయ్స్ ఒక సిలెండర్ మీద రూ.1150 నుండి1200లు దాకా వసూలు చేస్తున్నారు. ఎజెన్సీ నిర్వాహకులు డెలివరీ భాయ్స్‌కు చెల్లించాల్సిన డబ్బులను వినియోగారుల నుండి వసూలు చేసుకోమని సంస్థ నుండి వచ్చే యాజమాన్యం తమ ఖాతాలో వేసుకుంటున్నారనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిభంధనల మేరకు ఒక కిలోమీటర్ లోపల ఉంటే ఎలాంటి సర్వీసు చార్జీ లేకుండా వినియోగదారునికి ఇవ్వాలి అయితే సంభంధిత అధికారుల పర్యవేక్షణ లోపమో లేక వారి చేతి వాటమో కాని వినియోగదారులు రూ.30నుండి 50 వరకు డెలివరీ బాయ్స్‌కు చెల్లించుకోవలసిన పరిస్థితులు నెలకొన్నాయి. అలాగే పల్లెలలో అయితే డెలివరీ బాయ్ ఎంత చెబితే అంత రూ.100 నుండి 150దాకా చెల్లిస్తున్నామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఒక కిలోమీటరు నుండి 30 కిలోమీటర్ల దూరం ఉంటే



రూ.10లు చెల్లించాలని ప్రభుత్వ మరియు గ్యాస్ సంస్థల నిభంధన ఉంటే దానిని తుంగలో తొక్కి మేము నిర్ణయించిన రేటు చెల్లించాల్సిందేనని లేకుంటే మీకు చుక్కలే అన్నట్టు గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రవరిస్తున్న, పర్యవేక్షించాల్సిన సంభంధిత పౌర సరఫరాల శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారించడంపై వినియోగదారులు అసంతృప్తిని వ్యక్తం చేస్తు ఇప్పటికైన దీనిపై జిల్లా ఉన్నతాధికారులు స్పంధించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

## వరద ప్రభావిత జిల్లాలకు మ్యాన్ పవర్ సిద్ధం చేయాలి



**: కలెక్టర్ డా. ఏ. సిరి**

**కర్నూలు, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**
మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన సమయంలో వరద ప్రభావిత జిల్లాలైన నెల్లూరు, తిరుపతికి మ్యాన్ పవర్, మెటీరియల్ పంపేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో వివిధ శాఖలతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ, "జిల్లాలో రానున్న రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అన్ని శాఖలు ముందస్తు చర్యలు తీసుకోవాలి," అని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ పోల్స్, మెటీరియల్ సిద్ధంగా ఉంచాలని, ఆర్ అండ్ బి శాఖ ప్రతి మండలంలో సిబ్బంది, కాంట్రాక్టర్లను నియమించుకోవాలని ఆమె సూచించారు. ట్రాక్టర్లు, డీజిల్ నిల్వలు, బ్రిడ్జీల వద్ద మరమ్మత్తు సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వరద ప్రభావిత జిల్లాలకు నిత్యావసర సరుకులు, పశుగ్రాసం, మందులు, త్రాగునీటి ప్యాకెట్లు పంపేందుకు అన్ని శాఖలు సమన్వయంగా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. శిధిల భవనాలు వెంటనే ఖాళీ చేసి ప్రత్యామ్నాయ వసతి ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు. సమావేశంలో డిఆర్వో వెంకట నారాయణమ్మ, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మకర్తల మండలి సభ్యులు ప్రమాణ స్వీకారం

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు27, ప్రభాతవార్త**
శ్రీశైలం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం సోమవారంనాడు చంద్రవతి కల్యాణ మండపంలో జరిగింది. దేవస్థానం ఈఓ ఎం. శ్రీనివాసరావు సభ్యులు చిట్టిబోట్ల భరద్వాజ శర్మ, గుల్ల గంగమ్మ తో ప్రమాణ స్వీకారం చెయించారు. వారితో పాటు ప్రత్యేక ఆహ్వానితులు ఎ. శ్రీనివాసలు ఉన్నారు. ప్రమాణ స్వీకారంకు శ్రీశైలం ఏమ్మెల్యే బుడ్డారాజశేఖరరెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, సభ్యులు ఎ. అనిల్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే మాట్లాడుతూ శ్రీశైలక్షేత్ర అభివృద్ధి నూతన ధర్మకర్తల మండలి కృషి చేయాలన్నారు. మండలిలో రాష్ట్ర ప్రబుత్వం చెంచు గిరిజనులకు అవకాశం కల్పించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ కార్తిక మాసంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందుల లేకుండా అధికారులు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన ధర్మకర్తల మండలి సహకారంతో శ్రీశైలక్షేత్ర మరిన్ని అబివృద్ది పనులు చెపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో.. ఉచిత కంటి వైద్య శిబిరం

**కర్నూల్ హాస్పిటల్ డాబర్ 27 ప్రభాతవార్త :**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ భరత్ హాస్పిటల్ కంటి సేవా విభాగం డాక్టర్ స్వాతి . ఎమ్మెస్ ఆప్తాల్ . భరత హాస్పిటల్ సహకారంతో దినేదేవరపాడు గ్రామం లో మారెమ్మ గుడి దగ్గర కంటి వైద్య శిబిరానికి పూర్తి స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో 120 మంది చూపించుకోగా 30 మందికి ఆపరేషన్ అవసరమయ్యేది తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా. కేజీ గోవిందరెడ్డి డా. కేవీ సుబ్బారెడ్డి చైర్మన్ డాక్టర్ కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ అధినేత ,కర్నూల్ కార్పొరేషన్ 17వ వార్డు కే. పద్మలత రెడ్డి సర్పంచ్ కె మాధవస్వామి ముఖ్య



అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేజీ గోవిందరెడ్డి మాట్లాడుతూ అనేకం గ్రామాలలో కంటి పై అవగాహన ,నేత్రదానం పైన ప్రజలలో అవగాహన కల్పించడం శుక్లాల్లో ఉన్న వాళ్ళకి ఉచిత ఆపరేషన్లు భరత్ హాస్పిటల్ కంటి విభాగం లో చేయబడును తెలియపరిచారు. డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మారుమూలగ్రామాలలో ఎంతోమంది వృద్ధులు మహిళలు కంటికి సంబంధించిన జబ్బులతో బాధపడుతున్నారని వారికి డా. కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ సహాయ సహకారాలు తో ఆపరేషన్ అయిన తర్వాత ఉచిత కంటి అద్దాలు ఇస్తామని తెలియపరిచారు. కంటి వైద్య శిబిరం ద్వారా అనేకమందికి కంటికి సంబంధించిన జబ్బులు మరియు ఆపరేషన్లు ప్రజలు ఉపయోగించుకోవాలని శ్రీ కెవి సుబ్బారెడ్డి తెలియపరిచారు. అదేవిధంగా కార్పొరేటర్ 17 వార్డ్ శ్రీమతి కేపద్మలత రెడ్డి మాట్లాడుతూ ఉచిత మందులు, రవాణా సౌకర్యాలు తమ వంతు మేము చేస్తామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మాజీ చైర్మన్ జి శ్రీనివాస్ యాదవ్ కె మద్దయ్య నాగరాజారావు మహేశ్వర్ రెడ్డి ప్రకాష్ తిరుమల్ పాల్గొన్నారు

## ఆయుధాల ప్రదర్శనను.. పరిశీలించిన ఎస్పీ

**: పోలీస్ అమరవీరుల వారోత్సవాలు**

**కర్నూలు, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**
పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో నిర్వహించిన "ఓపెన్ హౌస్" ఆయుధాల ప్రదర్శన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థి దశ నుంచే అవగాహన కలగడం అవసరమని తెలిపారు. ప్రజల్లో పోలీసు వ్యవస్థపై విశ్వాసం పెంపొందించడం, పోలీసుల కష్టసాధ్యమైన విధులను ప్రజలకు పరిచయం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని చెప్పారు. విద్యార్థులకు ఎఆర్ సిబ్బంది ఆయుధాల వినియోగ విధానాలు, ఆయుధాల రకాలు, వాటి ఉపయోగం, పని తీరు తదితర అంశాలను వివరించారని తెలిపారు. ప్రతి విభాగం కార్యకలాపాలపై అవగాహన కలిగించడం ద్వారా విద్యార్థుల్లో సమాజ సేవ పట్ల ఆసక్తి పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, ఆర్ఐలు పోతలరాజు, జావేద్, నారాయణ, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కర్నూలు నగరంలోని మాంటిస్సోరి స్కూల్, శ్రీలక్ష్మీ స్కూల్, శ్రీ చైతన్య స్కూల్‌లకు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సందర్శించారు.



## ప్రజా అర్జీలను నాణ్యతతో.. పరిస్కరించాలి

**: రీ ఓపన్ అయిన దరఖాస్తులనువెంటనే క్లియర్ చేయండి**



**నంద్యాల, అక్టోబరు 27, ప్రభాతవార్తప్రతినిధి**
ప్రజా సమస్యల పరిస్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నాన్యతతతో ప్రజలు సంతృప్తి చెందే రీతిలో పరిస్కరించాలని కలెక్టరు రాజకుమారి అదేశించారు. సోమవారము కలెక్టరేట్లఓని పిజిఅర్‌యస్‌హాల్లో జేసి కెకార్తీక్ డిఅర్ఓ రామయు నాయక్ డిప్యుటి కలెక్టర్లు సంబందిత అదికారులు పాల్గొన్నారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ ప్రతి అర్జిని చదివి నాన్యతతో నిర్ణీత కాల పరిమితిలోగా పరిస్కరించా లని అదికారులను అదేశించారు. గత రెండు వారాల్లో రీఓపన్ అయిన 481 దరఖాస్తులునాకనయిన ప్రదానంగా రెవున్యు సర్వే విబాగాల్లో అదికశాతము ఉనాక్నయని వెంటనే స్పందించి క్లియర్ చేయాలని తహవీలుదారుర్లు అర్డిఓలకు అదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిస్కారంపై ఫిడ్బ్యాక్ స్వీకరణ 39శాతము మాత్రమే ఉ్దని 50శాతానాకి పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని అదేశించారు. అలాగే గడువులోపు పరిసారించలాల్సిన సమస్యలపై కూడా ప్రత్యేకదృస్టి సారించి క్లియర్ చేయాని అదేశించారు. అలాగు పెండింగుల్లో ఉన్న అడిట్ పై దీస్టి పెట్టిచర్యలు తీసుకోవాలని కలెక్టరు చెప్పారు.

**పిజిఅర్‌యస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు**
ప్యాపాలి మండలంలోని గుడిపాడు గ్రామానికి చెందిన సుగుణ వారి తక్కరడి పేరున సర్వే నెంబరు 594లో రెండె ఎకరాలు విస్తీర్ణంలో పొలంల ఉందని అ భూమిని కొంత మంది అన్‌లైన్ లో తమపేరుతో మార్చుకున్నారని సదరు భూమిని పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. పగిడ్యాల మండలం వీరాపురము గ్రామానికి చెందిన యస్ నరసరావుకు చెందినభూమిని నీలం సంజీవరెడ్డి ఎశైలం ప్రాజెక్టు కోసం స్వాదీనము చేసకున్నారని అందుకు నష్టపరిహారము కింద ఉద్యోగ అవకాశము కల్పించాలని జిల్లా కలెక్టరును కోరారు. అళ్లగడ్డ మండలంల అర్ పాపంపల్లెకి చెందిన బి.మోహన్‌రెడ్డికి పి.చింతకుంటలో ఒక ఎకరా భూమి ఉందని అయితే అన్‌లైన్లఓ 90సెంట్లు నమోదు అయిందని మిగతా భూమిని పిరిశీలించిఅన్‌లైన్ చేయించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఇంకా 282 మంది దరఖాస్తులు అందించారు.

# ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దళిత అధ్యాపకుడిపై వేదింపులు..!?

: జక్కం సుధాకర్ అధ్యాపకుడిపై మానసిక వత్తిలు : తోటి అధ్యాపకులే దళితుడుపై వివక్షత చూపించడం తగదు : కళాశాలలో జరిగిన అక్రమాలను ప్రశ్నించినందుకే కక్షసాధింపు : గతంలో అధ్యాపకులపై ఎస్సీఎస్టీ కేసు సాక్షం చెప్పినందుకు కక్ష : కాంట్రాక్టు, ప్రభుత్వ అధ్యాపకుల వేతనాల మంజూరుకు మాములు ఇవ్వాల్సిందే : ప్రభుత్వ అనుమతులకు విరుద్దంగా పిఆర్‌సి ఇవ్వడం సిగ్గుచేటు నాకు న్యాయం చేయకపోతే మాలమహనాడు ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్దం

**ఆత్మకూరు, అక్టోబర్27,ప్రభాతవార్త:** విద్యార్థులకు కళాశాలలో చదువులు చెప్పి వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దాల్సిన అధ్యాపకులే తప్పుగు మార్గంలో నడుస్తూ తోటి అధ్యాపకుడిపై కుల వివక్షత పేరుతో అనువుఅనువునా వేదింపులకు, మానశిక వత్తిలకు గురి చేస్తున్న దళిత అధ్యాపకుడు జక్కం సుధాకర్ సోమవారం తమ ఆవేదన విలేకరుల ముందు వ్యక్తం చేశారు. కళాశాలలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా చేస్తున్న నిధుల మంజూరుతో పాటు గతంలో ఒక దళిత అధ్యాపకుడికి ఎస్సీఎస్టీ అట్రాసిటి కేసులో తోటి దళితునిగా సాక్షం చెప్పినందుకు ఉద్దేశ పూర్వకంగా గత కొన్ని సంవత్సరాల నుంచి మానశికంగా వత్తిలు పెడుతునే ఉన్నారని అన్నారు. కళాశాలలో కుల వివక్షతన చూపిస్తూ కొందరు అగ్రవర్ణాలకు చెందిన అద్యాపకులు అందరు కలసి ఒక టీమ్‌గా ఏర్పాడి నన్ను ప్రతిసారి రెచ్చగొట్టడం జరుగుతుందన్నారు. గత ప్రిన్సిపల్ ప్రభుత్వ కళాశాలో తన అధికారం దుర్వినియోగం చేసి కాంట్రాక్టు అద్యాపకులకు వేతనాల విషయంలో నిర్లక్ష్యం చేసిన వాటిని ప్రశ్నించినందుకు నన్ను ఎంతో మానశిక వేదింపులకు గురి చేయడం జరిగిందని దళిత అధ్యాపకుడు జక్కం సుధాకర్ వాపోయారు. కళాశాలలో అధ్యాపకుల ప్రభుత్వ, కాంట్రాక్టు, ఉద్యోగుల వేతనాలు మంజూరు చేయాలంటే నెల మాములు తప్పనిసరిగ్గా ఇవ్వాల్సిందేనని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కళాశాలలో పనిచేసే అద్యాపకులకు పిఆర్‌సి ఇవ్వాలని ఎక్కడా లేకపోయిన ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలో ఓ అద్యాపకుడికి పిఆర్‌సి ఇవ్వడం విడ్డురంగా ఉందని ప్రశ్నించారు. నాడు నేడు పనులో జరిగిన అవినీతి అక్రమాలు జూనియర్ కళాశాల గోల్డెన్ సిలివర్ జూబ్లి వేడుకలో ప్రిన్సిపల్ అనుచరులు అక్రమ వసూలకు పాల్పడిన్నట్లు ఆరోపించారు. కాంట్రాక్టర్ అద్యాపకుల జీతాల విషయంలో నిర్లక్ష్యం చేసి ప్రతి కాంట్రాక్టు అద్యాపకుడి నుంచి వేల రూపాయాలు వసూలు చేసిన చరిత్ర నెలకొందని వివరించారు. ప్రభుత్వ అనుమతులు లేకపోయిన ఇష్టరాజ్యంగా తనకు అనుకూలంగా ఉన్న అద్యాపకులకు ప్రిన్సిపల్ తమ అధికారంను దుర్వినియోగం చేసి ఆ నిధులను పక్కదావ పట్టించడం జరిగిందని వివరించారు. విద్యార్థులకు పాఠలు చెపాల్సిన నన్ను నా విధులను నేను నిర్వహించకుండా నాపై లేనిపోని తప్పుడు ఆరోపణలు చేస్తూ నాపై విద్యార్థి సంఘాలతో లేనిపోని పిటిషన్‌లు అందించడం ఎంత వరకు సబబు అన్ని ప్రశ్నించారు. కళాశాలలో కొందరు ప్రత్యేక టీమ్‌గా ఏర్పాడి నాపై ఉద్దేశ పూర్వకంగా కక్షసాదింపు చేస్తున్న అగ్ర వర్ణాలపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు అయ్యేంత వరకు మాలమహానాడు సంఘం ఆధ్వర్యంలో నాకు న్యాయం జరిగే వరకు పోరాటానికి సిద్దమవుతామని తెలియజేశారు. నాపై అంతర్గత దాడి చేయాలనే ఆలోచనను మనుషులో పెట్టుకోని నన్ను అవమారుస్తు ప్రతిసారి నువ్వు దళితవుడని వేళ్లు ఎత్తి చూపెడుతూ ఆ అగ్రవర్ణాల అద్యాపకులకు తెలిసిన సోషల్ మీడియాలో నాపై తప్పుడు ఆరోపణలు వైరల్ చేయడం మానశిక ఇబ్బందులు పెట్టడం తోటి అద్యాపకులు కులవివక్షత చూపిస్తే నేను ఎవరికి చెబుకోవాలని తమ ఆవేదన వ్యక్తపరిచారు.



## బాధితా కుటుంబానికి అండగా టీడీపీ ప్రభుత్వం

– రూ.5 లక్షల చెక్కును అందజేసిన టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్



**దేవనకొండ, అక్టోబరు27, ప్రభాతవార్త ;** బాధితా కుటుంబానికి టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని దేవనకొండ మండల టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో బాధితా కుటుంబ సభ్యుడైన కురువ దర్గయ్యకు టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి నుంచి రూ.5 లక్షల చెక్కును టీడీపీ మండల కన్వీనర్ అందించారు. ఆయన మాట్లాడుతూ ఐరన్‌బండ మజారా గ్రామమైన లక్కందిన్నె గ్రామ నివాసి కురువ తిప్పక్క, కురువ నాగన్న దంపతులు గత నాలుగు నెలల క్రితం ప్రమాదవశాత్తు మరణించారన్నారు. వీరు మరణించిన తర్వాత ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, సంబంధిత ధ్రువపత్రాలను టీడీపీ కేంద్ర కార్యాలయానికి పంపడం జరిగిందన్నారు. ఆ తర్వాత వారికి కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రూ.5 లక్షలు వారి కుమారుడు కురువ దర్గయ్య ఖాతాలో జమ కావడం జరిగిందన్నారు. సమ అయిన సందర్భంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఆలూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్‌లకు కురువ దర్గయ్య, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, రాజశేఖర్‌గౌడ్, మల్లెపల్లి రంగడు, నాగేష్‌గౌడ్, కురువ శేషన్న, మద్దిలేటి, మారెప్ప, మద్దిలేటి ఆచారి, బండపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## జిల్లెడబుడకల సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీసు

– విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు – ఎంపీడీఓ జ్యోతి

**దేవనకొండ, అక్టోబరు 27, ప్రభాతవార్త;** మండలంలోని జిల్లెడబుడకల గ్రామ పంచాయతీ సచివాలయానికి ఉదయం 11;30 గంటలైనా అధికారులు ఎవరూ రాకపోవడంపై ఎంపీడీఓ జ్యోతి చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు సచివాలయంలో పనిచేస్తున్న 9 మంది సచివాలయ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఇందులో సుధీర్‌రెడ్డి (అగ్రికల్చర్ అసిస్టెంట్), వై.అరుణకుమారి (ఏఎన్‌ఎం), రాజశేఖర్ (ఇంజనీరింగ్ అసిస్టెంట్), సాలమ్మ (జీఎంఎస్‌కే), హైమావతి (వెటర్నరీ అసిస్టెంట్), సుంకన్న(వీఆర్వో గ్రేడ్–2), ఐశ్వర్య (డబ్ల్యూఈఏ), రాజునాయక్ (డిజిటల్ అసిస్టెంట్ పీఎస్ గ్రేడ్–6), వెంకటేష్ (పంచాయతీ కార్యదర్శి గ్రేడ్–4)లకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతి ఉద్యోగి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ తెలిపారు.

## దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహారిస్తాం-టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి




**ఆస్పరి,అక్టోబరు 27,ప్రభాతవార్త:** శ్రీగిరి కొండల్లో వెలిసిన శ్రీ పంచలింగేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి తమ వంతుగా సహకరిస్తామని ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బిలిగిరి గ్రామ సమీపంలో ఉన్న శ్రీగిరి క్షేత్రంలో ఆలయ నిర్వాహాకులు శ్రీనివాసనాయన రమాదేవి ఆధ్వర్యంలో శ్రీపంచలింగేశ్వరస్వామి ,కామేశ్వరీ అమ్మవారికిప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపి ఆర్.కృష్ణయ్య నిధులు రూ.20లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని శ్రీనివాసనాయన దంపతులు వైకుంఠం జ్యోతి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు శ్రీగిరి క్షేత్రంలో వెలసిన శ్రీపంచలింగేశ్వరస్వామి ఆలయం రోజురోజుకు అభివృద్ధి వైపు వెళ్ళడం సంతోషకరమన్నారు. ఆలూరు నియోజకవర్గం ప్రజలు బాగుండాలి అని శ్రీగిరి క్షేత్రం శ్రీపంచలింగేశ్వరస్వామి వారి ఆశీస్సులు ఎల్లవేలల ఉండాలని ఆకాక్షించారు. అనంతరం టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతిని పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. మాజీ సోసైటి డైరెక్టర్ కృష్ణయాదవ్, ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటేశ్వర్లు, జాతీ అధ్యక్షులు శ్రీనివాసులు, టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీషాద్రినాయుడు, వాణిజ్య విభాగం కార్యదర్శి ముత్యాలరెడ్డి, శ్రీనవాసగౌడు, టిడిపి నాయకులు శ్రీనువాసులు, వెంకటేష్, పులిశేఖర్, నారాయణ, రంగస్వామి, రాముడు, రోగన్న, బిజెపి నాయకులు అర్పణ, నరసప్ప, నాగేష్,నాయుడు, తిక్కయ్య పాల్గొన్నారు.

## సొసైటీ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోండి



**వెల్దుర్తి, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**సొసైటీ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ ఛైర్మెన్ బొమ్మన రమాకాంత రెడ్డి అన్నారు.వెల్దుర్తి సహకార పరపతి సంఘం లిమిటెడ్(పిఎసిఎస్) సొసైటీ కార్యాలయాన్ని ఆయన సోమవారం సందర్శించారు. రైతుల రుణాల వివరాలను ఇంచార్జ్ సిఇఓ ఆచారిని అడిగి తెలుసుకున్నారు. ఛైర్మెన్ బొమ్మన రమాకాంత్‌రెడ్డి రైతులకు క్రాప్‌లోన్లు, మార్టిగేజ్ లోన్లు(ఎల్‌డి), ఉద్యోగస్తులకు వ్యక్తిగత రుణాలు తమ సొసైటీలో ఇస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల శ్రేయస్సుకై అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో రైతన్నలను అన్ని విధాలా మేలు జరుగుతుందన్నారు. పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సహకారంతో తమ సొసైటీలో ఎక్కువ మంది రైతులకు నిబంధనల ప్రకారం రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## తుఫాన్ నేపధ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కొత్తపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్తః** తుఫాన్ నేపధ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఉమారాణి అన్నారు. ఆమె సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో విఆర్వోలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాన్ సమయంలో అధికారుల సూచనలు పాటించాలన్నారు. అధికారులు సూచించిన సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. ప్రజలు ఎలాంటి పుకార్లు నమ్మవద్దన్నారు. పాతభవనాలు, చెట్లు, విద్యుత్ వైర్లు వంటి ప్రమాదకరమైన ప్రాంతాలకు దూరంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 1800420101 టోల్ ఫ్రీ నంబరుకు సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ ఆరుణ, అశోక్‌కుమార్, వేణుగోపాల్, రామసుబ్బయ్య, లింగస్వామి, శ్రీనివాసులు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన అవసరం

**మహానంది, అక్టోబరు 27, ప్రభాతవార్తః**



క్యాన్సర్‌పై ప్రతిఒక్కరికి అవగాహన అవసరమని నోడల్ అధికారి డాక్టర్ కాంతారావు తెలిపారు. శని వారం మహానంది మండల పరిధిలోని తిమ్మా పురం వైద్యశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిగ్రస్థులను గుర్తించేందుకు ప్రభుత్వం సర్వే ప్రారంభించిందన్నారు. సర్వేలో ఏవరైనా బ్రెస్ట్ క్యాన్సర్ ఏదైనా క్యాన్సర్ బాధితులను గుర్తించి మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వాసుపత్రులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్య క్రమంలో పిహెచ్‌సి వైద్యులు వేణు కార్తీకేయ, పిహెచ్‌ఎన్ అమీనా బీ, ఎంపిహెచ్ ఎస్ నరసింహారావు, ఎంపిహెచ్‌ఈవో వుశేన్‌రెడ్డి, ఏఎన్‌ఎం దుర్గాదేవి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపిన డ్రైవర్‌కు జైలుశిక్ష



**ఆళ్లగడ్డ, అక్టోబరు 27, ప్రభాతవార్తః** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రజల భద్రతను పెంపొందించేందుకు పట్టణ సిఐ యుగంధర్ ఆద్వర్యంలో పట్టణ ఎస్‌ఐలు, సిబ్బంది గత కొద్దిరోజులుగా ఆళ్లగడ్డ పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, అతివేగంగా వాహనాలు నడిపే వాహనదారులపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన ప్రైవేట్‌స్కూల్ బస్సు డ్రైవర్ గుర్రం భాస్కర్ తండ్రి నడిపి తిరుపాల్ (50), రుద్రవరం మండలం నర్సాపురం గ్రామనివాసిని సోమవారం ఆళ్లగడ్డ జూడిషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టు నందు హాజరుపరచగా మేజిస్ట్రేట్ అతనికి 10 రోజులు జైలుశిక్ష విధించారు.

## అన్నదానం సత్రం ఏర్పాటుకు భూమిపూజ

**కొత్తపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్తః**

నంద్యాల జిల్లా కొత్తపల్లె మండలంలోని కొలనుభారతి క్షేత్రానికి వెళ్లె మార్గం శివపురం సమీపంలో కాల భైరవ నిత్యం అన్నదాన సత్రం ఏర్పాటు చేసేందుకు నవంబరు 3న భూమిపూజ నిర్వహించనున్నట్లు కాల భైరవ నిత్యాన్నదాన సత్రం కమిటీ నిర్వాహకులు నాగార్జునగౌడ్ తెలిపారు. ప్రస్తుతం చిన్న గుడిసెలో అన్నదాన కార్యక్రమం సాగుతుంది. శాశ్వతంగా నిత్యాన్నదాన కార్య క్రమాన్ని కొనసాగించేందుకు భవన నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు తరలివచ్చి భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## ఆళ్లగడ్డ డిప్యూటి ఎంపీడివోగా ఆశ్వనీకుమార్

**ఆళ్లగడ్డ, అక్టోబరు 27, ప్రభాతవార్తః**

ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని శిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయితీ ఈవో ఆశ్వనీకుమార్‌ను ఆళ్లగడ్డ మండల డిప్యూటి ఎంపీడివోగా ఉన్నతాధికారులు బాధ్యతలు అప్పగిస్తు అదేశాలు జారీచేశారు. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా, చురుగ్గా పనిచేసే స్వభావాన్ని అధికారులు గుర్తించి ఆళ్లగడ్డ మండల డిప్యూటి ఎంపీడివో బాధ్యతలు అప్పగించారు. ఈసందర్భంగా ఆశ్వనీకుమార్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులతో సమన్వయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు కృషిచేస్తానని తెలిపారు.

## ఆటో డ్రైవర్లు ప్రశాంతంగా జీవనం కొనసాగించండి



**ఆత్మకూరు,అక్టోబర్ 27,ప్రభాతవార్త:** ఆటో డ్రైవర్లు ప్రశాంతమైన వాతవరణంలో తమ కుటుంబాలను జీవనం కొనసాగించే విదంగా ముందుండాలని ఆత్మకూరు ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో ఇస్కాల, దుద్యాల, కొత్తపల్లి, శివపురం, కురుకుంద ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నారాయణరెడ్డి మాట్లాడుతూ సుదూరా ప్రాంతాల నుంచి వెళ్లే ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు అధిక లోడుతో వెళ్లకూడదని సూచించారు. ప్రతి ఆటో డ్రైవరుకు తప్పనిసరిగా లైసెన్సు, ఇన్సు రేన్సు ఆటోకు సంబందించిన రికార్డులు అని అందుబాటులో ఉండాలని వివరించారు. ఆటోలు క్రమపద్దతిలో నడుపుకునే విదంగా ఆటో యూనియన్‌లు కలసికట్టుగా ముందుకు వెళ్లాలని వివరించారు. ఒకరిపై ఒకరు ఘర్షణ వాతవరణం చేసుకునే విదంగా ఆటో స్టాండ్‌ల దగ్గర డ్రైవర్లు అతి ఉత్సహం చూపిస్తే తాటతీయక తప్పదని హెచ్చరించారు. ఏదైన ఆటో డ్రైవర్ల సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకోని వస్తే ఆ సమస్యను సమరస్యంగా పరిష్కరిస్తామని వివరించారు. రోడ్డు ప్రమాదాలను నివారించి కుటుంబాలతో కలసిమెలసి ఉండే విదంగా ఆటో డ్రైవర్లు తమ గమ్యస్థానాలను చేరుకోవాలని వివరించారు.

## మొక్కజోన్న కొనుగోలు కేంద్రం, మద్దతు ధరలు ఇవ్వాలి



**ఆత్మకూరు,అక్టోబర్27,ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.2400లు వెంటనే అమలు చేయాలని, మండల కేంద్రాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ప్రబాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎ.రాజశేఖర్‌లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కరివేన గ్రామంలో అరబోసిన మొక్కజోన్న గింజలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా లక్ష 57వేల ఎకరాలో మొక్కజోన్న పంట సాగు చేశారని, రైతులు ఒక్కొక్క ఎకరాకు పెట్టుబడిగా వేలకు వేలు పెట్టారని ఖర్చుకు తగ్గ దిగుబడి రావడం లేదని వాపోయారు. రైతులందరికి ఈ క్రాప్ బుకింగ్‌తో సంబంతం లేకుండా ప్రతి ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్, కృషి పండ్ల తోటల సంఘం అధ్యక్షులు బైరాపురం మహెబుబ్‌బాషా, నాయకులు కిరణ్, రాముడు, నాగేంద్ర, రణధీర్, రామ్‌నాయక్, సురేంద్ర, రైతులు పాల్గోన్నారు.

## చెరుకులపాడులో శివాలయంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి



**వెల్దుర్తి, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామంలోని శివాలయంలో కార్తీకమాసం మొదటి సోమవారం పురస్కరించుకొని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి కుటుంబసభ్యులతో కలిసి శివలింగానికి అభిషేకం, కుంకుమార్చన చేశారు.ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నామన్నారు.ఈ మాసంలో భక్తితో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కంగాటి వాసంతమ్మ, క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి దంపతులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలలో నోవి విద్యార్థుల ప్రతిభ



**తుగ్గలి,అక్టోబరు 27,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలి లోని నోవి కాన్సెప్ట్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థి బి.శివ కేశవ 8వ తరగతి అండర్–14 విభాగంలో నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనపరిచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయులు తిప్పయ్య తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు చాల ముఖ్యమని, తమ పాఠశాల విద్యార్థి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో మంచి ప్రతిభ కనపరచాలన్నారు. ఎంపిక అయిన విద్యార్థినిని హెచ్‌ఎం తోపాటు ఉపాధ్యాయులు అభినంధించారు. పీఈటి ఇమ్రాన్‌బాష పాల్గొన్నారు.

## హులేబీడులో పిడుగు పడి 10 గొర్రెలు మృతి

**ఆలూరు,అక్టోబరు 27,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని హులేబీడు గ్రామంలో రాముడు నే వ్యక్తికి చెందిన 10 గొర్రెలు పిడుగుపడి మృతి చెందాయి. సోమవారం గొర్రెల మంద పొలంలో మేపుతుండగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తుండగా హఠాత్తుగా పిడుగుపడిన సంఘటన చోటు చేసుకుంది. మృతి చెందిన గొర్రెల విలువ దాదాపు లక్ష రూపాయలు ఉంటుందని ప్రభుత్వం రాముడు కుటుంబానికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని స్తానికులు కోరారు.

## వంకదారు శ్రీనాథ్‌గుప్తాను సన్మానించిన అనంతపురం ఎంపీ

- వంకదారు శ్రీనాథ్‌గుప్తా సేవలు భేష్...
- అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో వంకదారుకు సన్మానం చేసిన ఎంపీ
- అవోపా, వామ్, లయన్స్ క్లబ్ సమక్షంలో సేవలు అందించడం హర్షించదగ్గ విషయం
- అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**ఆదోనిలీగల్, అక్టోబరు27, ప్రభాతవార్త;** ఆదోని పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవాకర్త, ఐఐఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి, ఆదోని పట్టణ అవోపా,వామ్ అధ్యక్షులు, లయన్స్ క్లబ్, వికాస తరంగిణి ఆదోని శాఖ చీఫ్ కో ఆర్డినేటర్ వంకదారు శ్రీనాథ్‌గుప్తాను అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ శాలువా వేసి సన్మానించారు. సోమవారం ఎంపీ తన క్యాంపు కార్యాలయంలో శ్రీనాథ్‌గుప్తాను కలిసి శాలువాతో సత్కరించి ఉత్తమ సేవా అవార్డు మెమోంటోను అందించారు. కర్నూలు జిల్లాలో వెయ్యికి పైగా ఉచిత కంటి ఆపరేషన్లు అవోపా, వామ్ స్వచ్ఛంద సంస్థల ద్వారా చేయించినందుకు, వికాస తరంగిణి ద్వారా దాదాపు 3 వేలకు పై చిలుకు చిన్నారులకు స్వర్ణామృత ప్రసానం ఔషధం అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎన్నో ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం, ఎందరికో ఉచిత వైద్యసేవలు అందించేందుకు కృషి చేయడం హర్షణీయమని ఎంపీ పేర్కొన్నారు. అవోపా, వామ్ స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలను ఎంపీ అభినందించారు. అందులో పనిచేస్తున్న వంకదారు శ్రీనాథ్‌గుప్తా సేవలు కూడా మరువలేనివని ప్రశంసించారు. సేవలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## రాయలసీమ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తాం




**ఆదోనిలీగల్, అక్టోబరు27, ప్రభాతవార్త;** రాయలసీమ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తామని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకప్ప, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున అన్నారు. సోమవారం స్థానిక రాయలసీమ మిల్లు దగ్గర ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఐఎఫ్‌టీయూ జిల్ల అధ్యక్షులు ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని పట్టణంలో వేలాది కార్మికులకు జీవనాధారమైన మూడు స్పిన్నింగ్ మిల్లులు మూతపడ్డాయన్నారు. దీంతో వీటిపై ఆధారపడిన వేలాది మంది కార్మికులు వీధిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ చట్టబద్ధంగా కార్మికులకు రావాల్సిన గ్రాట్యుటీ, పీఎఫ్, పెన్షన్ చెల్లించడంలో యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. అలాగే రాయలసీమ మిల్లు గోడౌన్స్‌ను నెలకు రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల బాడుగకు ఇస్తున్న కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలు మాత్రం ఇవ్వడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇప్పటికే 150 నుంచి 200 మంది కార్మికులకు పీఎఫ్, పెన్షన్ నేటికీ ఇవ్వలేదన్నారు. దీక్షకు మద్దతుగా వచ్చిన పీఓడబ్ల్యూ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మణి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి యంకన్న, సీఐటీయూసీ పట్టణాధ్యక్షులు గోపాల్, ఐఎన్‌టీయూసీ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, పీడీఎస్‌యూ డివిజన్ నాయకులు రసూల్, ఇస్వీ మల్లికార్జున మాట్లాడుతూ మిల్లు మూతబడి 25 సంవత్సరాలు అయినా కొంతమంది కార్మికులు అనారోగ్యం, వృద్ధాప్యంతో చనిపోయినా యాజమాన్యం ఏమాత్రం బకాయిలపై స్పందించలేదన్నారు. కార్మికులకు న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా రావాల్సిన పీఎఫ్, పెన్షన్ కోసం కార్మికశాఖ అధికారులకు, పీఎఫ్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు, యాజమానాయనికి ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు. అధికారులు, యాజమాన్యం స్పందించేవరకు దీక్షకు తమ మద్దతు తెలుపుతామని వారు తెలిపారు. కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు రాజు, ఐఎఫ్‌టీయూ మండల నాయకులు సౌరప్ప, కుమార్, నారాయణ, మల్లి, ఖాదర్‌రెడ్డి, మోషన్, పీడీఎస్ఓ నాయకులు తిరుమలేష్, శివ పాల్గొన్నారు.

## ప్రమాదకర ఇంటి నుండి తక్షణమే ఖాళీచేయండి

– ఎమ్మార్వో దోని అల్‌ఫ్రెడ్



**రుద్రవరం, అక్టోబరు 27, ప్రభాతవార్తః** మండల కేంద్రంలోని చంద్రుని పేటలో నివాసం ఉంటున్న పోలా నారాయణ ఇంటిని మండల రెవిన్యూ అధికారి దోని అల్‌ఫ్రెడ్ సోమవారం సందర్శించి తనిఖీచేశారు. పోలా నారాయణ నివసిస్తున్న మట్టి పైకప్పు గృహం తీవ్ర ప్రమాదకర స్థితిలో ఉందని ఎమ్మార్వో గుర్తించారు. దీంతో ఆ ఇంటిని తక్షణమే ఖాళీ చేయాలని నివాసి అయినా పోలా నారాయణకు ఎమ్మార్వో అదేశాలు ఇచ్చారు. ప్రమాదం జరగకముందే నివాసిని సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇంటిని వెంటనే ఖాళీచేయించడంతో పాటు నారాయణను అక్కడి నుండి తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విఆర్వో, ఏఆర్ఏలకు అదేశాలు ఇచ్చారు.

## చురుగ్గా తాగునీటి సంపు పనులు

– జెడ్పీ నిధులు రూ.19 లక్షలతో నిర్మాణం పనులు



**హొళగుంద, అక్టోబరు27, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలోని ఎంపీడీఓ కార్యాలయం వెనక జెడ్పీ నిధులు రూ.19 లక్షలతో నిర్మిస్తున్న సంపు పనులు చురుగ్గా సాగుతున్నట్లు ఎంపీపీ నూర్జహాన్ తనయుడు ఈసా, వైసీపీ సీనియర్ నాయకులు కోగిలతోట శేషప్పలు తెలిపారు. సంపు పనులను పరిశీలించి మాట్లాడుతూ హొళగుంద మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో 2.5 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం గల సంపు నిర్మాణం పనులు పూర్తి అయితే హొళగుందవాసులకు తాగునీటి సమస్య ఉండవన్నారు. ఎంపీటీసీలు ఇంగళదహాల్ మల్లికార్జున, మల్లికార్జుననాయక్, గ్రామ పంచాయతీ సిబ్బంది గోపాల్ పాల్గొన్నారు.


## చౌడేశ్వరీదేవి ఆలయ అభివృద్ధికి రూ.25 వేలు విరాళం



**బనగానపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్తః** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీదేవి దేవస్థానం అభివృద్ధికి నందవరం గ్రామ వాస్తవ్యులు కీ.శే.పన్నీరు బ్రహ్మయ్య ఆచారి వారి కుమారుడు, మనువరాలు పన్నీరు సుప్రజ, పన్నీరు శేషయ్య ఆచారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.25,116ల చందాను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దళితుల ఆత్మగౌరవం కాపాడుకోవడమే మా లక్ష్యం

– ఎమ్మార్పీఎస్



**కొలిమిగుండ్ల, అక్టోబరు 27, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని దళితులందరు దళితుల ఆత్మగౌరవం, ఆస్థిత్వాన్ని కాపాడుకోవడమే మా లక్ష్యమని నవంబరు 1న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుల మందకృష్ణమాదిగ ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ విజయవంతానికి నంద్యాల జిల్లా ఇంచార్జి డా.మున్నంగి నాగరాజు అదేశాల మేరకు కొలిమిగుండ్ల మండలంలోని ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని సోమవారం నిర్వహించిన ఎస్సీ కమ్యూనిటిహాల్‌లో ఓ ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంలో కొలిమిగుండ్ల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల అధ్యక్షులు తోళ్ళ నాగాంజనేయ, గోపాల్‌గారి దస్తగిరి, ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రవేటీకరణతో పేదల జేబులు గుల్ల

**క్రిష్ణగిరి, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**



మెడికల్ కాలేజీల ప్రవేటీకరణతో పేదల జేబులు గుల్ల అవుతాయని క్రిష్ణగిరి జెడ్.పి.టి సి కె.యి సుభాషిణి అన్నారు.సోమవారం మండల పరిదిలోని మల్లాపురం గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రవేటీకరణపై కోటి సంతకాల కార్యక్రమంను చేపట్టినారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మేలు చేస్తామమని అదికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వైద్య రంగంలో పి.పి.పివిదానంను ప్రవేశపెట్టి పేదవాడికి వైద్యం అందకుండా చేస్తుం దన్నారు.ప్రభుత్వం ప్రజల కనీస అవసరాలు అయినటువంటి విద్య.వైద్యం,త్రాగునీరు వం టి వాటిని కల్పించాలన్నారు.వైసీపీ ప్రభుత్వంలో వచ్చినటువంటి మెడికల్ కాలేజీలలో పి.పి విదానం ప్రవేశపెట్టి పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారన్నారు.ఈ విదానంను కూటమి ప్రభుత్వం విరమించకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామన్నారు.ఈ కార్య క్రమంలో వైసీపీ నాయకులు పోతుగల్లు తెలుగు వెంకటేశు,వెంకటరాముడు,తదితరులు పాల్గోన్నారు.

# క్రమశిక్షణ కలిగిన విద్యార్థులు జీవితంలో విజేతలు నిలుస్తారు..!

– ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర




**పగిడ్యాల, అక్టోబరు 27, ప్రభాతవార్త :** క్రమశిక్షణ కలిగిన విద్యార్థులు జీవితంలో విజేతలుగా నిలుస్తారని ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర అన్నారు. పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట జెడ్పీపాఠశాలలో సోమవారం పోలీసు అమరవీల వారోత్స వాలలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణలేకుంటే జీవితంలో ఏమి సాధించలేరనీ క్రమశిక్షణలేని జీవితం వ్యర్థమన్నారు. ఉపాధ్యాయుల పట్ల విద్యార్థులకు గౌరవభావం తప్పని సరిగావుండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చెప్పేపాఠాలు శ్రద్ధగా విని ఉన్నత విద్యావంతులుగా రాణించేందుకు ఒక లక్ష్యం పెట్టుకుని సాధించేవరకు విశ్రమించరాదన్నారు. సమస్యలు ఉంటే ఉపాధ్యాయులకు చెప్పాలి తప్పా మీరు గర్షణలకు పాల్పడరాదన్నారు. తప్పనిసరైతే పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చన్నారు. యువకుడికి 21సంవత్సరాలు, యువతికి 18సంవత్సరాలు నిండిన అనంతరం వివాహాలు చేసుకోవాలన్నారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమనీ, చట్టం ఉల్లంఘించిన వారు శిక్షార్హులవుతారన్నారు. బాల్యవివాహాలు జరిగినట్లైతే 100కుఫోన్‌చేయవచ్చానీ, డ్రగ్స్‌కు దూరంగా వుండాలనీ, సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా వుండాలనీ విద్యార్థులు వారి తల్లిదండ్రులతోపాటు తమ చుట్టుపక్కల ఉన్నవారికి వివరించవలసిన బాధ్యత ఎంతైనావుందన్నారు. ఆదేవిధంగా దిచక్రవాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్‌మెట్ వాడాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రత్యేమైన నిఘా వుంచామనీ, మండలంలోని ఏగ్రామములోనైనా సంఘటన జరిగిన కొన్ని నిముషాలలో తమకు సమాచారం తెలుసుందనీ ఎవ్వరికి తెలియదులే తప్పిదాలకు పాల్పడితే వప్పులో కాలువేసి నట్టేఅన్నారు. ఏదైనా సమస్యలు వుంటే తమదృష్టికి తెస్తే పరిష్కరిస్తామనీ ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్రమణేశ్వరి స్వామి సన్నిధి కాటసాని దంపతులు



**నంద్యాల, అక్టోబరు 27,ప్రభాతవార్తప్రతినిధి**
బనగానపల్లె మాజీ యంయల్ఏ కాటసాని రామిరెడ్డి దంపతులు శ్రీకొత్తూరు సుబ్రమణేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. కార్తీక మాసములో సోమవారము కావడముతో కాటసారని రామిరెడ్డి సతీమణి జయమ్మలు స్వామిని దర్శించుకుని అక్కడి పూజలు చేశారు. ఈసందర్భముగాఆలయఅర్చకులు కాటసాని దంపతులకు అలయ మర్యాదలతో స్వాగతము పలికి తీర్థప్రసాదాలు అందించారు.

# పేద ప్రజలకు వైద్యాన్ని దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం



**కర్నూలు ,అక్టోబర్ 27 : ప్రభాతవార్త ప్రతినిధి :** కూటమి పాలకుల నిర్లక్ష్యం వల్ల పేద ప్రజలకు మెరుగైన వైద్యం దూరమైందని ఏఐవైఎఫ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్‌చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిం చారు. ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు అధ్యక్షత వహించగా ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న లు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి పాలకుల అసమర్థత నిర్లక్ష్యం వల్ల పేద మధ్యతరగతి ప్రజలకి ఆరోగ్య శ్రీ వైద్య సేవలు దూరమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2700 కోట్లు ఆరోగ్యశ్రీ నిధులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు అక్టోబర్ నెల 10వ తేదీ నుండి ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలిపివేసిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పేదల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఎంత ఉందో అర్థం అయితుందని వారు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించి ఆరోగ్యశ్రీ వైద్య సేవల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి అత్యవసర పరిస్థితుల్లో ఏ ఒక్క ప్రాణం పోయినా అది రాష్ట్ర ప్రభుత్వ హత్యగానే భావించవలసి ఉంటుందని వారు హెచ్చరించారు. ఏఐవైఎఫ్ నగర నాయకులు చంటి, కృష్ణ, రవి, శివ, అఖిల్, రాజ్ కుమార్, హుస్సేన్, రసూల్, ప్రభాకర్, సూర్య మధు, శీను, బాలకృష్ణ, నరేష్, శివుడు, రంగన్న, సుంకన్న, గౌస్ పాల్గొన్నారు.

# రైతులకు వణుకుపుట్టిస్తున్న మొంథా తుఫాన్..!

**రుద్రవరం, అక్టోబరు 27, ప్రభాతవార్తః**



గత పది రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు తీ వ్రంగా నష్టపోయిన రైతులకు మరో తుఫాన్ దూసుకువస్తుండడంతో రైతులకు వణుకుపుట్టే పరిస్థితి నెలకొంది. రుద్రవరం మండల పరిధిలోని ఆలమూరు, హరినగరం, ముకుందాపురం, నర్సాపురం, ముత్తలూరు, తిప్పారెడ్డిపల్లె, చిత్రేనిపల్లె, ఆర్ నాగవరం, రెడ్డిపల్లి, రుద్రవరం, కొండమాయపల్లె, వెలగల పల్లి, అప్పనపల్లె, పెద్దకంబలూరు తదితర గ్రామాల్లో ఈ ఏడాది మొక్కజొన్న దాదాపు 10 వేల ఎకరాలకు పైగా సాగుచేశారు. వరి 12 వేల ఎకరాలకు పైగా సాగుచేశారు. అలాగే మినుము 3 వేల ఎకరాల్లో సాగుచేశారు. అయితే ఈ పంటలంతా కోతదశలో ఉండగా వర్షాలు కురుస్తుండడంతో అడపా దడపా వర్షం కురువనప్పుడు రైతులు కొంతమేరకు మొక్కజొన్న, మినుము పంటలను కోతలు చేశారు. పండిన పంటలకు కూడ గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర అవేదన వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న పంట నాణ్యత ఉండగా రూ.2200లకు వ్యాపారులు మొదట కొనుగోలుచేశారు. ప్రస్తుతం భారీగా కురుస్తున్న వర్షాలకు పంట తడవడంతో క్వింటా రూ.1600లకు అడుగుతున్నారు. మినుము పంట ఎకరాకు 3 నుంచి 5 క్వింటాలు వరకు దిగుబడులు వచ్చాయన్నారు. క్వింటా రూ.3500 నుంచి రూ.4,000లకు కొనుగోలు చేస్తున్నారని దీంతో రైతులకు పెట్టిన పెట్టుబడులు రాక తీవ్రంగా నష్టపోయామన్నారు. ప్రస్తుతం మొక్కజొన్న పంట ఎకరాకు 15 నుంచి 20 క్వింటాలు దిగుబడులు ఉన్నాయన్నారు. అయితే అరకొరగా పండిన ధాన్యం వర్షానికి తడవడంతో వ్యాపారులు గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయడం లేదన్నారు. ఇలా నష్టపోతుంటే వారం రోజులు గడవకముందే మరో తుఫాన్ దూసుకువస్తుండడంతో రైతుల్లో వణుకు మొదలైంది. వరి కోత దశలో ఉండడంతో తుఫాన్ గాలి కారణంగా ఇప్పటికే మండలంలో వంద ఎకరాలకు పైగా వరిపంట నేలకోరింది. మరలా తుఫాన్ మొదలుకావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పండిన పంటలకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి గిట్టుబాటు ధరకు పంటలను కొనుగోలు చేయాలని లేకపోతే రైతులు తాము పెట్టిన పెట్టుబడులు రాక తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కంబదహాల్‌లో సంతకాల సేకరణ..



**పెద్దకడబూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు పెద్దకడబూరు మండల పరిధిలో కంబదహాల్ గ్రామంలో సోమవారం వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు ప్రజలు చేత సంతకాలు చేయించారు ఈ సందర్భంగా వైసీపీ నేత పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వైసిపి ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మాణాలు చేపడితే వాటిని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రైవేట్ సంస్థల అప్ప చెప్పడము సిగ్గుచేటుఅన్నారు 60 నుండి 80 పూర్తయిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేట్ పరం చేయడం దారుణమన్నారు మెడికల్ కాలేజీలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దస్తగిరి పెద్ద రంగస్వామి వరస్వామి రంగస్వామి భీమన్న ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి



**మంత్రాలయం, అక్టోబరు27, ప్రభాతవార్త;** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం పట్టణానికి చెందిన వైసీపీ కార్యకర్తలు వివిధ ప్రమాదాల్లో గాయపడ్డారు. ఇందులో వైసీపీ నాయకులు శివప్ప కుమారుడు సంపత్, అమీన్ తల్లి మాబామ్మలు రాయచూరులోని బాలంకి, లక్ష్మి నారాయణ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి సోమవారం బాధితుల ఆసుపత్రులకు వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన అనారోగ్యం నుంచి కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితా కుటుంబ సభ్యులను అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వీర వెంట వైసీపీ మండల అధ్యక్షులు భీంరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, మురళిరెడ్డి పాల్గొన్నారు.

# బస్సుయాత్రను జయప్రదం చేయండి



**కర్నూలు విద్య, అక్టోబరు 27, ప్రభాతవార్తః**
అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ ర్యంలో రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లో రూ.6400 కోట్లు విడుదల చేయాలని, జీవో నం.77ను రద్దుచేయాలని యూనివర్శిటిలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని రాష్ట్రంలో ఉన్న మెడికల్ కళశాలలను ప్రైవేట్‌పరం చేసే విధానం పిపిపి విధానాన్ని రద్దుచేయాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి అధ్వర్యంలో అక్టోబరు 22 నుంచి నవంబర్ 12 వరకు ఇచ్ఛాపురం నుండి హిందూపురం వరకు జరిగే ఏఐఎస్ఎఫ్ బస్సు యాత్ర జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న పేర్కొన్నారు. ఆయన నవంబరు 10న నగర సమితి అధ్వర్యంలో జరిగే ఏఐఎస్ఎఫ్ బస్సు యాత్ర జయప్రదం చేయాలని వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. రాష్ట్రంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితమై విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తుందని వందల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ లేక వారి సర్టిఫికెట్లు కళాశాలలోనే ఉంచి ఎటు చదువుకోలేక చదువులను మధ్యలోనే అపేస్తున్నారని దీనివల్ల పేద మధ్యతరగత విద్యార్థుల చదువులు అర్థాంతరంగా అగిపోతున్నాయన్నారు. ఇటువంటి అనేకం చేస్తు విద్యను ఏమాత్రం పట్టించుకోకుండా ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధివచ్చేవిధంగా విద్యార్థులందరు ఏకమైన రాష్ట్రప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ఆశోక్, సహాయ కార్యదర్శి మధు, ఉపాధ్యక్షులు అజయ్, నాయకులు చందు, వంశీ, ఆజయ్ పాల్గొన్నారు.

# మొదటి కార్తీకసోమవారం పూజ నిర్వహించిన..

**బనగానపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్తః**



మొదటి కార్తీక సోమవారం పురస్కరించుకొని ఆళ్లగడ్డ మండలం ఎగువ అహోబిలం వెనుక భవనాశి నది వద్ద పావన నరసింహస్వామి మెట్ల దగ్గర ప్రతిష్టచేయబడిన పావన నరసింహస్వామి అభిషేకం చేయడం జరిగిందని శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మీ సమేత పావన నరసింహస్వామి దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, ధర్మకర్త విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు ప్రధాన అర్చకులు బాలిశెట్టి నరసింహమూర్తి మొదటి కార్తీకసోమవారం పూజ చేసి అభిషేకం నిర్వహించినట్లు పేర్కొన్నారు.

# సెయింట్ పీటర్స్ బీఈడీ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి



**పత్తికొండ, అక్టోబరు 27,ప్రభాతవార్త:** పట్టణంలోని సెయింట్ పీటర్స్ బిఈడీ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు మునినాయుడు ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. పేమెంట్ సీటుతో చేరిన విద్యార్థుల నుండి ఏడాదికి ఒక్క విద్యార్థి నుంచి రూ.40 వేల నుండి రూ.50 వేల వరకు ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నారని, అలాగే కన్వీనర్ కోటలో విద్యార్థులు అన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి పత్తికొండ సెయింట్ పీటర్స్ బీఈడీ కళాశాలలో అప్షన్ పెట్టుకోవడానికి కళాశాల పేరు చూపడంలేదని మొత్తం 100శాతం సీట్లను కళాశాల యాజమాన్యం పేయెంట్ సీట్లు కింద అమ్ము కుంటున్నారని ఆయన ఆరోపించారు. కళాశాలలో అధ్యాపకులు ఎవరు లేరని విద్యార్థులు మాత్రం 100 శాతం అడ్మిషన్లు ఉన్నాయన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహించడంలేదని, కళాశాల లో ల్యాబ్ కనీస వసతులు కాని లేవని దీనిపై అనేక సార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. వెంటనే కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. టిఎన్ఎస్ఎఫ్ నాయకులు బీటి పవన్, వినయ్‌కుమార్‌గౌడ్, భాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.

# పాఠశాల ప్రహరిగోడకు వేసిన బంకులను తొలగించండి

– స్పందనలో కలెక్టర్‌కు వినతి




**కోడుమూరు,అక్టోబర్ 27, ప్రభాతవార్త :** కోడుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరిగోడకు వేసిన అక్రమ బంకులను తక్షణమే తొలగించాలని పాఠశాల ప్రధానపాధ్యాయులు రామచంద్రుడు స్పందనలో జిల్లా కలెక్టర్‌కు విన్నవించినట్లు తెలిపారు. ఈ మార్గంలో నిత్యం రద్దీగా వాహనరాకపోకలు తిరుగుతున్నందంతో ట్రాఫిక్ సమస్యలు జఠిలమవుతున్నాయి. అంతేగాక ఆ సమయంలో పాఠశాలకు వచ్చే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కల్గుతున్నందంతో ఈ మార్గంలో ఎప్పుడు ఏ క్షణాన్న ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరుగుతాయోనన్న భయంతో విద్యార్థులు రోడ్డును దాటాల్సి వస్తోందన్నారు. ఇలాంటి వాటి వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని ఇది వరకే విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయుల దృష్టికి తీసుకొచ్చిన సందర్భాలు ఉన్నాయన్నారు. పాఠశాల ప్రహరి గోడకు వేసిన అక్రమ బంకులకు తాము ఎవ్వరికీ అనుమతి ఇవ్వలేదని, ఈ బంకులు వేయడంతో రహదారి ఇరుకుగా మారిందన్నారు. ఇక్కడ బంకులు వేసుకున్న వారు ఏర్పాటు చేసుకున్న వ్యాపారస్థులు చిక్కన్ అమ్మకాలతో పాటు విద్యార్థులు చెడుమార్గాల బారిన పడే గుట్కా,సిగరెట్ల వ్యాపారాలను సాగిస్తున్నారని అలాంటి వారి అమ్మకాలకు అడ్డుఅదుపులేకుండా పోయిందన్నారు. ఈ విషయంపై అనేక సార్లు మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేదు. వాటిని తొలగించాలని ఇది వరకే రెండు సార్లు నోటీసులు ఇచ్చినా వాటిని బంకుల నిర్వాహకులు ఖాతరు చేయడం లేదన్నారు. అందుకే ఈ సమస్యను ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే స్పందన కార్యక్రమంలో ఇక్కడ అక్రమంగా వేసిన బంకులను తొలగించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రుడు తెలిపారు.

# రైతులు అప్రమత్తంగా ఉండాలి



**హొళగుంద, అక్టోబరు27, ప్రభాతవార్త;** రాబోయే నాలుగు రోజులు (ఈనెల 27, 28, 29, 30వ తేదీల్లో) అధిక వర్షాలు ఉన్న నేపథ్యంలో హొళగుంద మండలంలోని వరి, పత్తి మరియు ఇతర పంటలు పండించే రైతులు మొంథా తుఫాన్ వల్ల అప్రమత్తంగా ఉండాలని హొళగుంద వ్యవసాయ అధికారి ఆనంద్ లోకాదల్ అన్నారు. మొంథా తుఫాన్ ప్రభావంతో పొలంలో మురుగు కాలువలు ఏర్పాటు చేసి నీటిని మళ్లించుకోవాలన్నారు. నీటిని తొలగించిన తర్వాత గింజ రంగు మారకుండా పొడ తెగులు, మానిపండు తెగులు రాకుండా నివారించడానికి ఎకరానికి ప్రోపికోనోజోల్ 25ఈసీ-200 ఎం.ఎల్. లేదా ఎక్సకోనోజల్ 5ఎస్‌పీ-400 మి.మీ. చొప్పున వరి పంట సాగుచేసిన రైతులు పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే పత్తి పంట వేసిన రైతులు పొలంలో మురుగు కాలువలను ఏర్పాటు చేసుకుని ఆగిన నీటిని వెంటనే తీసి వేసుకోవాలన్నారు. తుఫాన్ ఉన్న ఈ నాలుగు రోజులు పత్తి తీయడం చేయరాదన్నారు. తడి పత్తిని బాగా ఆరబెట్టిన తర్వాత మార్కెట్‌కు తరలిస్తే గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. మరిన్ని వ్యవసాయ సలహాలు, సూచనలకై స్థానిక రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని రైతులకు సూచించారు.

# మొంథా వర్షాభావ పరిస్థితుల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి



**నందికొట్కూరు,అక్టోబరు 27,ప్రభాతవార్త:** మొంథా వర్షాభావ పరిస్థితులతో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతేనే బయటికి రావాలని మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి తెలిపారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతు పట్టణ ప్రజలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాతావరణ శాఖ మరియు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ నంద్యాల వారి ఆదేశాల మేరకు మున్సిపల్ హెల్ప్‌లైన్ నెంబర్- 9059579188 ఏర్పాటు చేసినట్లు కమీషనర్ తెలిపారు. వర్షాలు కురుస్తున్న సమయంలో శిథిలావస్థకు చేరిన పాతబడిన ఇంట్లో, పాత గోడల వద్ద ఉండవద్దని, పిల్లలను విధ్యుత్ స్థంభాల వద్దకు వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసరమైతే హెల్ప్‌లైన్ నెంబర్‌ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

# కొలిమిగుండ్లలలో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

**కొలిమిగుండ్ల, అక్టోబరు 27, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలో సోమవారం సిఐ రమేష్‌బాబు ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లాపరిషత్ పాఠశాలలో విద్యార్థులతో ఓపెన్‌హౌస్ కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా విద్యార్థులనుద్దేశించి సిఐ రమేష్‌బాబు మాట్లాడుతూ సైబర్, క్రైమ్ నేరాల గురించి, అత్యవసర సమయాల్లో ఉపయోగించుకోవాల్సిన డయల్ 100, 112ల గురించి పోలీస్‌స్టేషన్‌లో ఉండే పోలీస్ వేపన్స్ గురించి పోలీస్ రికార్డుల గురించి, సమాజంలో జరుగుతున్న నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తు విద్యార్థులు మంచి నడవడిక కలిగి ఉండి చదువుకోవడం ద్వారా ఉన్నత స్థానాలకు వెళ్తారని, మంచిగా ఉండడం వల్ల ప్రయోజనాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# రైల్వే హైట్ గేజ్ తో పొంచి ఉన్న ప్రమాదం



**తుగ్గలి, అక్టోబరు 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలి లోని బెంగుళూరు..మంత్రాలయం వెళ్ళు రహదారిపై రైల్వే అండర్ బ్రిడ్జి కి రైల్వే అధికారులు ఏర్పాటు చేసిన హైట్ గేజ్‌తో ప్రమాదం పొంచిఉందని వాహనాదారులు, గ్రామస్తులు ఆంధోళన చెందుతున్నారు. ఊరి లోపలి భాగంలో రైల్వే అధికారులు ఏర్పాటు చేసిన హైట్ గేజ్‌ను ఎక్కువ ఎత్తు ఉన్న వాహనాలు ఆ మార్గం గుండా వెళుతూ తగలడంతో క్రింద నట్టు బోల్టాల వద్ద వెల్డింగ్ విరిగిపోయి కొంత బాగం గాలిలో లేచి సైడ్‌కు ఒరిగి ఉంది.. దీంతో ఆ మార్గం గుండా ప్రయాణిస్తున్న వాహనాదారులు, గ్రామస్తులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణం కొనసాగిస్తున్నారు. రాత్రి సమయాలలో భారీ వాహనాలు మరింత వేగంగా వచ్చి హైట్ గేజ్‌కు తగిలితే హైట్‌గేజ్ పక్కనే విధ్యుత్ లైన్ కూడా ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని వాహనాలదారులు స్తానికులు భయాంధోళనకు గురి అవుతున్నారు. ఇప్పటికైన సంభంధిత స్పంధించి హైట్ గేజ్ మరమ్మత్తులు చేపట్టాలని పలువురు కోరారు.

# సంకలాపురంలో వాటర్ ట్యాంకు నిర్మాణానికి పూజ

-రూ.25 లక్షల ఆర్‌డబ్ల్యుఎస్ నిధులతో వాటర్ ట్యాంకు నిర్మాణం



**బనగానపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్తః** మండలంలోని సంకలాపురం గ్రామంలో తాగునీటి వాటర్ ట్యాకు నిర్మాణానికి టిడిపి నాయకులు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం భూమి పూజ చేశారు. రోడ్ల భవనాలశాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో సంకలాపురం గ్రామంలో వాటర్ ట్యాంకు నిర్మాణానికి ఆర్‌డబ్ల్యుఎస్‌నిధులు రూ.25 లక్షల నిధులతో 40 వేల లీటర్ల సామార్థ్యం కలిగిన వాటర్ ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేశారు. త్వరితగతిన వాటర్ ట్యాంకు నిర్మాణాన్ని పూర్తిచేసి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. వాటర్ ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి టిడిపి నాయకులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ సాయికృష్ణ, టిడిపి నాయకులు ఆర్ సుదర్శన్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మనేకుర్తిలో భారీ వర్షానికి కూలిన పశువుల ఆస్పత్రి



**ఆలూరు,అక్టోబరు 27,ప్రబాతవార్త:** మండల పరిధిలోని మనేకుర్తి గ్రామంలో సోమవారం కురిసిన భారీ వర్షానికి పశువుల ఆసుపత్రి పూర్తిగా కుప్పకూలింది. ఈ సంధర్భంగా గ్రామ సర్పంచ్ తనయుడు దేవేంద్రప్ప, టిడిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతు పశువుల ఆస్పత్రి చాల కాలంగా శిథిలావస్తలో ఉండగా ఈ విషయం చాలసార్లు సంభంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఎవరు పట్టించేకోలేదని చివరికి కూలిపోయిందని, దాదాపు ఆరు గ్రామాల రైతులకు సంభంధించిన పశువులకు వైద్యం ఈ వైద్యశాలలో చికిత్సలు అందేవని భవనం కూలిపోవడంతో రైతులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని కావున ప్రభుత్వం వెంటనే స్పంధించి పశువుల ఆస్పత్రి నూతన భవనాన్ని నిర్మించాలని రైతులు కోరారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**హొళగుంద, అక్టోబరు 27, ప్రభాతవార్త;** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కురువ బుజ్జమ్మ పేర్కొన్నారు. సోమవారం హొళగుంద మండల పరిధిలోని చిన్నహ్యాట, బొమ్మగుండనహళ్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె రిబ్బన్ కట్ చేసా ప్రారంభించారు. పురోహితులు రాచయ్యస్వామి అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కురువ బుజ్జమ్మ, గ్రామ సర్పంచ్ డి.ఎస్.ఏసన్ ఎంపీటీసీ శివన్నలు మాట్లాడుతూ రెండు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేక చిన్నారులు ఇబ్బందులు పడేవారని తెలిపారు. ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని వారు పేర్కొన్నారు.గ్రామస్తులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# వర్షాలకు వివిధ పంటల్లో తీసుకోవాలసిన జాగ్రత్తలు



**గోనెగండ్ల, అక్టోబరు 27, ప్రభాతవార్త :** వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు కురియనున్నాయని వాతావరణ శాఖ తెలుపుతుంది కాబట్టి రైతులు వివిధ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ మహమ్మద్ ఖాద్రీ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజులు వర్షాలు కురియనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది.పత్తితీతలు తీయకుండా ఉండాలి,వర్షం తగ్గిన తర్వాత రెండు రోజులు ఎండ వచ్చిన తర్వాత తేమ తగ్గినక పత్తిని తీయవలెను.ఒకవేళ వర్షాలకు నీరు పొలంలో నిలబడితే ఆ నీటిని పొలంలో నిలవకుండా బయటికి పంపాలని సూచించారు.వర్షాలు తగ్గిన తర్వాత 2శాతం యూరియా లేదా నీటిలో కరిగే ఎరువులు 13.0. 45 అయిదు గ్రాములు లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలని అన్నారు.

**-ఃవేరుశనగ పంటలో తీసుకోవాలిసిన జాగ్రత్తలుః-** ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల్లో వేరుశనగ పంటకు తిక్క ఆకుమచ్చ తెగులు ఆశించే ఆవకాశం ఉంది.వర్షాలు తగ్గిన తర్వాత హెక్సాకొనోజోల్ రెండు మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటిని కలుపుకొని పిచికారి చేసుకోవాలి.

ః-ఉల్లి పంట కోతకు సిద్ధంగా ఉంటే వర్షాలు తగ్గిన తర్వాత ఉల్లిగడ్డలు కోయవలెను.కంది వర్షపు నీరు పోలంలో నిలిచినట్లుయితే నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు పొలం నుండి తీసి బయటకు పంపాలి.కాపర్ అగ్జిక్లోరైడ్ మూడు గ్రామలు ఒట లీటర్ నీటిని కలుపుకొని మొక్క తడిచేటట్టు పిచికారి చేసుకోవాలి

**ః-మొక్కజొన్న పంటలోః-** పొలంలో ముంపు నీటిని వీలైనంత తర్వగా బయటికి పంపాలి.ఎకరానికి 25 కిలోల యూరియా మరియు 10 కిలోల పొటాష్ ఎరువులు పైపాటుగా వేయాలి.

**ః-వరి పంటలోః-** ముంపు నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపాలి.ఈ వాతావరణంలో అగ్గి తెగులు సోకడానికి అనుకూలంగా ఉంటుంది.ఆకులపై నూలుకండ ఆకారంలో గోధమరంగు మచ్చలు వచ్చి ఆకులు ఎర్రబడతాయి.నివారణకు ట్రై సైక్లోజోల్ 0. 6 గ్రాములు లేదా కాసుగామైసిన్ రెండు మిల్లీలీటర్లు లేదా పుజీవన్ రెండు మీల్లీలీటర్లు ఒక లీటర్ నీటి కలిపి పిచికారి చేసుకోవాలి.

# చోరీ కేసు నిందితులు అరెస్టు



**క్రిష్ణగిరి, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** టోల్‌గేట్ వద్ద రూ 25 లక్షలు కాజేసిన చోరీ కేసు నిందితులను పోలీసులు సోమవారం రోజు చాకచక్యంగా అరెస్టు చేశారు.వారు తెలిపిన వివరాల మేరకు కర్నూలు సమీపంలోని వెంగన్నబావి దగ్గర చింతచెట్ల వద్ద ఇద్దరు నిందుతులు బ్యాగులు తగిలించుకొని అనుమానస్పదంగా నిలబడి ఉన్నారు.పోలీ సువాహనాలు చూసి పరుగు తీస్తున్న వీరిని వెల్దుర్తి సి.ఐ మధుసూధన్‌రావు,క్రిష్ణగిరి యస్.ఐ క్రిష్ణమూర్తి తమ సిబ్బందితో కలిసి వారిని పట్టుకున్నారు.వీరిని సోదాలు నిర్వహించగా వీరి వద్ద 25లక్షల రూపాయలు నగదు పట్టుబడింది.వీరిని అరెస్టు చేసి తీసుకొ ని వచ్చి విచారించగా నిందితులది ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంనకు చెందిన బిజ్నోర్ జిల్లా షియా లుల్ తాసిల్ మండలం అక్బర్‌పూర్ గ్రామం మహమ్మద్ షహీద్,సుహేబ్ ఇద్దరు పెయిటింగ్ పనిచేస్తూ జీవనం కొనసాగిస్తూ జల్సాలకు అలవాటుబడ్డారు. వీరద్దరిని విచారించగా చేసిన దొంగతనంను వారు అంగీకరించారు. వారి వద్ద ఉన్న సొమ్మును రికవరీ చేసి అరెస్టుచేసినట్లు పోలీసులు తెలిపారు.

# బూదూరులో దొంగతనం..

– 1.5 తులాల బంగారం, రూ.45 వేలు నగదు చోరీ – మా దృష్టికి రాలేదంటున్న పోలీసులు

**మంత్రాలయం, అక్టోబరు27, ప్రభాతవార్త;** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలీస్‌స్టేషన్ పరిధిలోని బూదూరు గ్రామంలో ఆదివారం రాత్రి దొంగతనం జరిగినట్లు తెలిసింది. ఇందులో దుండగులు బంగారు నగలతో పాటు నగదు ఎత్తుకెళ్లినట్లు సమాచారం. వివరాల మేరకు... గ్రామానికి చెందిన మోషే కుటుంబ సభ్యులు మూడు రోజుల క్రితం ఆదోనికి వెళ్లారు. అయితే ఇదే అదునుగా భావించిన సామేలుతో పాటు మరో ఇద్దరు దుండడగులు రాత్రి సమయంలో వీరి ఇంట్లో ప్రవేశించి 1.5 తులాల బంగారు నగలు, రూ.45 వేలు నగదును ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. ఇంటికి చేరుకున్న కుటుంబ సభ్యులు చోరీకి పాల్పడిన దుండగులను గుర్తించినట్లు తెలిసింది. మంత్రాలయం ఎస్ఐ శివాంజిల్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా... చోరీ జరిగిన విషయం మా దృష్టికి రాలేదన్నారు.

# సబ్ ట్రెజరీలో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు

**పత్తికొండ,అక్టోబరు 27,ప్రభాతవార్త:**



పత్తికొండ సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎలాంటి అక్రమాలు జరగడంలేదని అలాంది ఏదైన ఉంటే తన దృష్టికి తెస్తే కఠిన చర్యలు తప్పవని ట్రెజరీ ఆఫీసర్ ఉమాదేవి తెలిపారు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతు గత రెండు రోజులుగా పేపర్‌లో సబ్ ట్రెజరీలో అక్రమాలు అంటు వస్తున్న వార్తలు అవాస్తమని ఆమె తెలిపారు.

# తుఫాన్ దృశ్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఆళ్లగడ్డ, అక్టోబరు 27, ప్రభాతవార్తః**



బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన దోణి ప్రభావంతో రానున్న రెండురోజులు జిల్లా వ్యాప్తంగా భారీవర్షాలు, తుఫాన్ ఈదురుగాలుల ప్రభావం అధికంగా ఉంటుందని ప్రభుత్వం ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీచేయడం జరిగిందని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆళ్లగడ్డ రూరల్ సిఐ మురళీదర్‌రెడ్డి తెలిపారు. సోమవారం తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వాతావరణశాఖ హెచ్చరికల ప్రకారం 29వరకు జిల్లా వ్యాప్తంగా భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా 28న అర్థరాత్రి లేదా 29 తెల్లవారుజామున తుఫాన్ తీరందాటే అవకాశం ఉందన్నారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతుందన్నారు. ఆళ్లగడ్డ రూరల్ పోలీస్‌సర్కిల్ పరిధిలో ఆళ్లగడ్డ, చాగలమర్రి, ఉయ్యాలవాడ, దొర్నిపాడు మండలాల్లో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పురాతన ఇళ్లు, మట్టిమిద్దెలు, పూరిగుడెసెల్లో నివసించేవారు సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలన్నారు. వాగులు,చెరువులు, చెట్లు తీరప్రాంతాలకు దూరంగా ఉండాలన్నారు. తెలుగుగంగ, వాగులు, వంకలు, చెరువుల్లో వేటవెళ్లె మత్స్యకారులు వేటకు వెళ్లరాదన్నారు. అత్యవసరం అయితే తప్ప ఏవరు ఇళ్ళనుండి బయటకు రాకూడదన్నారు.

# బారీ వర్షాలకు.. జిల్లా వాసులు అప్రమత్తంగ ఉండాలి




**నంద్యాల, అక్టోబరు 27,ప్రభాతవార్తప్రతినిధి :** మొంథాఉఫాన్ ప్రబావముతో వచ్చేమూడు రోజుల పాటు జిల్లాలో బారీ వర్షాలు కురిసే అవకావము ఉందనిప్రజలందరినీ అప్రమత్తం చేయడముతో పాటు అవసరమైన భంద్రాతా చర్యలు తీసుకోవాలని జిల్లి కలెక్టరు రాజకుమారి అదేశించారు.సోమవారము కలెక్టరేట్‌పిజిఅర్‌యస్ మాల్లో తుపాన్ ప్రపబావ భ్కరదా చర్యలపై కలెకరు అదికారులతో సమీక్షించారు. ఈ సమావేషములో జేసి కార్తిక్‌చ డిఅర్‌ఓ రాముసాయక్ పాల్గొన్నారు,ఈసందర్బముగా అమె మాట్లాడుతూ మొంథా తుఫాన్ కాకానాడ, విశాఖపట్నము మ్దయ తీరం దాటుతుందని దాని ప్రబావము రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటునంద్యాల జిల్లాపైన ఖ ఉండే అవకాశము ఉందని అన్నారు. తుపాన్ ప్రబావము నేపద్యములో జిల్లాలోని రైతుతు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టరు సూచించారు. ముఖ్యంగా ఉల్లి మొక్కజొన్న టామోటా రైతులు పంట కోతను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో సుమారు 30శాతము మొక్క జొన్న కోత జరుగగా అతదిక తేమ కారణంగా పంటలకు తక్కువ దరలు పడే అవకాశము ఉందని వ్యాపారులుప్రభుత్వం నిర్ణయించిన దరలకే పంటలను కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు పంట కొత వాయిదా ప్రాముఖ్యతపై అవగాహణ కల్పించాలని వ్యవసాయ ఉద్యానవన అదికారులను కలెక్టరు అదేశించారు. జిల్లాలో పారిశుద్య నిర్వహణ సక్రమంగా జరుగడము లేదని ముఖ్యంగా అత్మకూరు పట్టణంలోనిర్లక్ష్యం కొనసాగుతుందన్నారు. దీనిపై ప్రత్యేక దీస్టి సారించి పారిశుద్య పనులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అమె మున్సుపల్ అదికారులను అదేశించారు. ప్రజలకు స్వచ్చమైన తాగు నీరు మాత్రమే అందేలా చ్యలు చేపట్టాలని అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో క్లోరినేషన్ తప్పనిసిరగా చేయాలని అమె సూచించారు. అదే విదముగా అర్‌ఓ ప్లాంటులో క్లోరినేషన్ నిర్వహించడమే కాకుంం ఫీల్టరు మెంబ్రేషన్లు శుబ్రపరచాలని నాణ్యత ప్రమానాలు పాటించాలని ప్లాంటును సీజ్ చేయాలని కలెక్టరు అదికారులను అదేశించారు. వర్షాల ప్రబావముతో ప్రమాదావస్థలో ఉన్న మట్టి మిద్దెల్లో నివసించే ప్రజలకు నోటీసులు జారీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రెవెన్యుఅదికారులు మున్సుపల్ కమీషనర్లు చర్యలు తీసుకోవాలని కలెక్టరు చెప్పారు. అదే విదముగూ కెనాల్సు,చెరువుల వద్ద గండి పడినప్రాంతాలను ముందుగనే గుర్తించి ఇసుక సంచులు వంటి అవసరమైన సమాగ్రిని సిద్దంగా ఉంచుకోవాలని అదిక వర్షపాతము సమోద్తైతే వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేట్టాలని చెప్పారు.జిల్లాలో అదార్ అప్‌డెట్ స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్న ట్లుచెప్పారు. ఇప్పఇ వరకు అదార్ వివరాలు సరి చేయని వారు తప్పనిసరిగా అబోమెట్రిక్ చిరునామా తదితర వివరాలను అప్‌డెట్ చేసుకోవాలని చెప్పారు. దీని ద్వారా ఈకెవిసి పూర్తి చేసి ప్రభుత్వ లబ్ది పొందే అవకాశము ఉంటుండదని చెప్పారు. రైతులు ఈక్రాప్ బుకింగ్ తప్పనిసరిగా పూర్తి చేయాలని వర్సాల వల్ల నష్టరిమారము అంచనా వేయగలమని వివరించారు.

# అమరవీరుల త్యాగాలు.. మరువ లేనివి



**నంద్యాల,అక్టోబరు 27,ప్రభాతవార్తప్రతినిధి** పోలఅసు అమరవీరులత్యాగాలుఅమరువ లేనివని జిల్లా యస్‌పి సునీల్‌షెరాన్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్స వాలల్లో బాగంగా ఓపన్ హౌస్ ఎగ్జిబిషన్ ను సోమవారము యస్‌పి ప్రారంబించారు. పోలీసుల విదులు వారు వాడే అయుదాలు బాద్యతలు తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోవడానికి ఓపన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పోలీసు జాగిలాం హానీ విన్యాసాలు అందరిని అకట్టుకున్నాయి. పోలీసు అమరవారుల త్యాగానలు స్మరించుకుంటు ప్రతి అక్టోబరు 21నుండి 31వ తేది వరకు సంస్కరణ వారోత్సవాలలు నిర్వహిస్తారు అందులో బాగంగను సోమవారము ఈ ఓపన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించామని యస్‌పి చెప్పారు. సమాజములో పోలీసుల పాత్ర విదులు త్యాగాలపై ప్రజల్లో అవగాహణ కల్పించేందుకు సంస్కరణ వారోత్స వాలు ఏర్పాటు చేశామన్నారు. పోలీసుల విదులు వారు వాడే అయుదాలు పరికరాలు బాద్యతలు వాంతి భద్ర నిర్వమణ తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోవాల న్నారు. విద్యార్థులు చక్కగా చదువకుని క్రమశిక్షణ అలవర్చుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షనలో ప్రజలు అందరూ పోలీసుశాఖకు సహకరించాలని కోరారు. ప్రదర్శణంలో ఈఓపన్ హౌస్ కార్యక్రమంలో పోలీసులు వాడే 410డిపి మస్కరట్ 7.62యంయంయంబోల్డు యాక్షన్ రైఫల్ 7.62యంయంయం యస్‌యల్‌అర్ 7.62యంయంయమంకె 47 రైఫల్ 9యంయంకార్బన్ 9యంయంయ పిస్టల్ వియలన పిస్టల్ 16యంయం పిపిటి ఫూడరల్ గ్యాస్ గన్ ఫెల్ 303 రపిల్ 380రివల్వరు




ఫైబర్ లాఠీ హెల్మెట్ స్టోన్ గార్డ్ బ్యాడీ ప్రొటెక్టోర్ పోలీసు వయర్‌లేస్ కమ్యునికేషన్ హాండ్ హెల్డ్ మెటల్డఇటెక్టోర్ డిప్ సర్చ్ మెటలన డిటెక్టోర్ డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టోర్ మొదలు వాటిని ప్రదర్శించారు.అనంతరము విద్యార్థు లకు ఎపి ప్రభుత్వం అమలు చేస్తున్న శక్తి యాప్‌పై అవగాహణ కల్పించారు.అనంతరము పోలీసు జాగేలాంహానీ విన్యాసాలు అందరిని అకట్టుకున్నాయి ఈకార్యక్రమంలో ఎయస్‌పి యుంగదర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



# లీగల్ ఎయిడ్ ప్యానల్ లాయర్స్ విధులు పై రివ్యూ మీటింగ్




**కర్నూలు అక్టోబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి ;** జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి కబర్ది జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారి సూచనల మేరకు కమిటీ మెంబర్స్ అయినా మొదటి అదనపు జిల్లా జడ్జి పి. కమలాదేవి, బి. లీలా వెంకట శేషాద్రి, సెక్రటరీకంసీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు, మురళీ మనోహర్ వారు కర్నూలు కోర్టు కాంపౌండ్ లో గల న్యాయ సేవా సదన్ నందు " ప్యానల్ లాయర్స్ విధులు పై రివ్యూ మీటింగ్" నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ప్యానల్ లాయర్స్ విధులు, చట్టపరమైన సలహాలు, కేసుల వివరాలు మరియు పరిష్కారము మొదలగు అంశాలను వివరించారు.అలాగే కేసుల యొక్క స్థితిగతులను తెలుసుకొని వాటిని ఏ విధంగా త్వరిత గతిన పరిష్కరించాలో అనే దానిపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సులోచన పాల్గొన్నారు.

# కళకళలాడుతున్న కోనేరు



**మిడుతూరు,అక్టోబరు 27,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మిడుతూరు వెలసిన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయం లోని కోనేరులో కొన్ని ఏళ్ళ అనంతరం నీరు రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. పూడికతో నిండి కొన్ని ఏళ్ళుగా కోనేరులో నీరు లేక చెత్తచెదారంతో నిండి పోయింది. దీంతో గ్రామ పెద్దలు ఇటీవలే సామూహికంగా పూడిక తీసి శుభ్రం చేయడంతో ఇటీవల కురిసిన వర్షానికి ఊట ద్వారా కోనేరు నిండుగా కనిపించడంతో స్థానికులు గ్రామ పంచాయితీ అధికారులు కోనేరు చుట్టుప్రక్కల శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని కోరారు. పూర్వం నుండి ఇదే కోనేరులో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసేవారని స్థానికులు తెలిపారు.

# పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ వరం



**కొత్తపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్తః** పేదప్రజలకు సిఎం రిలీఫ్ ఫండ్ వరమని టిడిపి నాయకులు కర్నాటి వెంకట శివారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మున్నాలు తెలిపారు. సోమవారం నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే, టిడిపి సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి బాధితులకు ఎంపీ బైరెడ్డి శబరి కార్యాలయంలో కొత్తపల్లి మండలం శివపురం గ్రామానికి చెందిన బోయ జయంతికి రూ.43,734లు, ముసలిమడుగు గ్రామానికి చెందిన బోయ అరుణకు రూ.1,17,000ల చెక్కులు బాధితులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అందజేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తుందన్నారు. ఎంపీ బైరెడ్డి శబరి సిఫారసులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే పరిగణలోకి తీసుకొని బాధితులకు నిధులు విడుదల చేయడం సంతోషకరమన్నారు. బాధితులు కూడ సిఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో శివపురం మాజీ సర్పంచ్‌లు శ్రీనివాసులు యాదవ్, రామకృష్ణుడు, టిడిపి నాయకులు గఫార్, మల్లికార్జున, బాధితులు పాల్గొన్నారు.

# భక్తులకు పాలు పంపిణి



**మహానంది, అక్టోబరు 27, ప్రభాతవార్తః** కార్తీక మాసం సందర ్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు పాలు పంపిణి చేశారు. కార్తీక మొదటి సోమవారం తెల్లవారుజామున నుండి శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లను దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు విచ్చేశారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత దర్శనం, ప్రత్యేక దర్శనాలు చేసుకున్న భక్తులకు వినాయక నంది ఆలయం ఎదురుగా ఈవో శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధులు భక్తులకు పాలు అందజేశారు. అనంతరం ఉచిత ప్రసాద కేంద్రాన్ని తనిఖీచేసి ప్రసాదాన్ని భక్తులకు భక్తితో అందించాలని సూచించారు. ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని శానిటేషన్ ఇంచార్జి మనోజ్‌ను అదేశించారు. ఆయన వెంటనే నాగభూషణం తదితరులున్నారు.

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న ప్రముఖులు



**శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబరు27,ప్రభాతవార్త** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను సోమవారంనాడు రాష్ట్ర సాంఘిక,సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి శ్రీశైలం మల్లన్న దర్శనార్థమై శ్రీశైలంకు చేరుకున్నారు.ఆలయ రాజగోపురం వద్ద ఈఓ ఎం.శ్రీనివాసరావు,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.అదే విధంగా శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్యే బుడ్డారాజశేఖరరెడ్డి ఇరువురు ప్రముఖులు శ్రీస్వామి అమ్మవార ్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి



ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా అర్చకస్వాములు తీర్థ ప్రసాదములు అందజేసారు.తదుపరి శ్రీస్వామివార్ల శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదములు, శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను ఈఓ శ్రీనివాసరావు అందజేసారు.

# మెడికల్ కాలేజిలను ప్రవేటీకరణ చేసేందుకు తీసుకున్న చర్యలు దుర్మార్గం

**నంద్యాల, అక్టోబరు 27,ప్రభాతవార్తప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణ చేసేందుకు చర్యలు తీసుకోవడము దుర్మర్గమని వెంటనే నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలలని మాజీ యంయల్‌ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి ఎమ్మెల్సీ ఇసాకుబాషాలు కుటమి ప్రభుత్వాన్ని డిమాండుడ చేశారు. వైసిపి అద్యక్షులు వైయస్ జగన్ ఇచ్చిన పిలుపు మేరకు కోటి సంతకాల సేకరనణ నిర్వహిస్తున్న నేపద్యములో సోమవారము నంద్యాలలో మాజీ యంయల్‌ఎయ శిల్పా రవి నేతృత్వంలో పట్టణంలోని గాందిసెంటరు నందు కోటీ సంతకాలు సేకరనణ నిర్వహించారు. ఈకార్యక్రమానికి పట్టణ ప్రజలు స్వచ్చందముగా వచ్చి తమ మద్దత్త తెలిపారు. ఈసందర్బముగా మాజీ యంయల్‌ఎ మాట్లాడుతూ కేఊటమి ప్రభుత్వం మెడికల్ కాలేజిలను పిపిపి విదానములో ప్రవేటు వ్యక్తులకు దారాదత్తం చేయడము దుర్మార్గమైన చర్యలని ఇటువంటి నిర్ణయాలను వెనక్కు తీసుకోవాలని డిమాండు చేశారు. గత వైసిపి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దూర దుస్టితో పేద మద్యతరగతి పిల్లల యొక్క బంగారు భవిషత్తును దృస్టిలో



ఉంచుకుని వైద్య విద్యాను చేరువలో చేసేందుకు రాష్ట్రంలోనూతనంగా 17 మెడికల్‌కాలేజిలను కేంద్ర ప్రభుత్వం యన్‌యంసి ద్వారా అనుమతులు తీసుకురావడము జరిగిందని తెలిపారు. అయితే తొలిదశలో నిర్మించిన ఐదు కాలేజిలను నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రారంబించారు. అటు తర్వాత అదికారములోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మిగతా 12 మెడికల్ కాలేజిలను నిర్మాణాలను పూర్తి చేసి ప్రారంబించేందుకు చర్యలను తీసుకోకుండా అడ్డుకుని దుర్మార్గంగా పేదవారి పిల్లలకు వైద్య విద్యను దూరము చేసేందుకు కుట్రెఉల పన్ని పిపిపి విదానము ద్వారా ప్రవేటు వ్యక్తులకు మెడికల్ కాలేజిలను నిర్వహణను అప్పజేప్పేందుకు నిర్ణియాన్నిఇ తీసుకోవడము జరిగిందన్నారు. దీనిని వైయస్‌అర్‌సి పార్టి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. ప్రజలనఉ మాత్రం మెడికల్ కాలేజిలు ఉన్నాయన్న వాస్తవంన తులుసని అయితే ఇందుకు బిన్నంగా కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మాత్రము మెడికల్ కాలేజిల కంటికి కపించడము లేదని ఎంతో హాస్యస్పదముగా ఉందన్నారు. మెడికల్ కాలేజిలను న్రపవేటీకరణ చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఇందులో బాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో కోటీ సంతకాలసేకరనన నిర్వహించి మెడికల్ కాలేజిలను ప్రవేటీకరణ చేయకుండా వాటిని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్లతో వైసిపి అద్యఓలు జగన్ నాయకత్వంలో రాష్ట్ర గవర్నరు కువినతి పత్రము అందచేయడము జరుగుతుందని చెప్పారు. ఈకోటీ సంతకాల సేకరనణ కార్యక్రమానికి జ్రల్లో వెలువెత్తుఉన్న చైతన్యం స్వచ్చందంగ వారందరూ ముందుకు వచ్చి కూటమి ప్రభుత్వ వ్యతిరేక విదానాలను ఎండ గడుతూ తమయొక్క సంపూర్ణ మద్దత్తును తెలియజేస్తున్నారని చెప్పారు.

# పోలీస్ అమరవీరులు.. సంస్మరణ వారోత్సవాలు



**బనగానపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్తః** పోలీస్ అమరవీరుల తాగ్యాలను స్మరించుకుంటూ అక్టోబరు 21 నుంచి 31వ తేది వరకు నిర్వహించే సంస్మరణ వారోత ్సవాల్లో భాగంగా సోమవారం బనగానపల్లె పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు విధి నిర్వహణలో ఉపయోగించే అయుధాలు, వాటి పనితీరు సాంకేతిక సాధనాల గురించి అర్బన్ సిఐ ప్రవీణ్‌కుమార్, ఎస్‌ఐ దుగ్గిరెడ్డి, ఎస్‌ఐ కల్పనలు విద్యార్థులకు వివరించారు. ఈసందర ్భంగా సిఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరించుకోవడంతో పాటు సమాజంలో పోలీసుల పాత్ర, విధుల త్యాగాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సంస్మరణ వారోత ్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు విధులు, వారు వాడే ఆయుధాలు, పరికరాలు, బాధ్యతలు, శాంతిభద్రతల నిర్వహణ తదితర అంశాలు విద్యార్థి దశలోనే తెలుసుకోవడానికి ఈఓపెన్‌హౌస్ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. విద్యార్థులు కొత్తగా చదువుకొని క్రమశిక్షణ అలవర్చుకోని ఉన్నతస్థాయిలను చేరుకోవాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలన్నారు. ప్రదర్శనలో ఉంచిన ఆయుధాలు, ఈఓపెన్ హౌస్ కార్యక్రమంలో పోలీసులు 9ఎంఎం పిస్టోల్, 303 రఫీల్, ఫైబర్ లాటీ, హెల్మెట్ స్టోన్ గార్డు, బాడీ ప్రటెక్టర్ పోలీస్‌వైర్‌లెస్ కమ్యూనికేషన్ మొదలగు పరికరాలు అవివనిచేసే విధానం గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం రూపొందించిన శక్తియాప్ వాటి ప్రయోజనాల గురించి సమాజంలో జరుగుతున్న వివిధ రకాల నేరాల ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలపై జరిగే నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలని మహిళా ఎస్‌ఐ కల్పన వారి సిబ్బంది వివరించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పట్టణంలోని అన్ని జూనియర్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్తీక తొలి సోమవారం భక్తులకు కిటకిటలాడిన శైవక్షేత్రాలు

**– శివనామస్మరణతో మారుమోగిన యాగంటి క్షేత్రం**



**బనగానపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్తః** కార్తీక తొలి సోమవారం సందర ్భంగా బనగానపల్లె మండలంలోని పలు శైవక్షేత్రాలు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తుల శివనామస్మరణలతో మారుమోగాయి. తెల్లవారుజామున పుణ్యస్నానాలు అచరించి భక్తిశ్రద్దలతో శివాలయాలను, క్షేత్రాలను సందర్శించి శివయ్యకు ప్రత్యేక పూజలు చేసి కార్తీకదీపాలను వెలగించారు. ప్రధానంగా ప్రముఖ శైవక్షేత్రం యాగంటి క్షేత్రానికి ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున పోటేత్తారు. పెద్ద పుస్కరణిలో పుణ్యస్నానాలు అచరించిన భక్తజనం క్యూలైన్‌లలో వెళ్లి శ్రీఉమామహేశ్వరులను దర్శించుకున్నారు. దర్శనం అనంతరం గాలిగోపురం ఎదురుగా ఉన్న ధ్వజస్థంభం వద్ద కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న నేపధ్యంలో ఆలయ ముఖ్య కార్యనిర్వాహణాధికారి అసిస్టెంట్ కమిషనర్ పాండురంగారెడ్డి, యాగంటిపల్లె ఉప సర్పంచ్ బండి మౌలిశ్వర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది భక్తుల రద్దీని అంచనా వేస్తు అందుకు అనుగుణంగా క్యూలైన్ పర్యవేక్షణ చేసి భక్తులకు గర్భాలయంలో స్వామివారి అభిషేకాలకు, స్పర్శదర్శనాలకు అవకాశం కల్పిస్తు ప్రతిఒక్కరికి త్వరితగతిన స్వామివారి దర్శనం కలిగేలా రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అదేశాల మేరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు పెద్దకోనేరు నుండి మెట్లమార్గం చలువపందిర్లు వేసి దేవాలయ ప్రాంగణంలో తాగునీటి సౌకర్యం ప్రత్యేకంగా పులిహోర ప్రసాదాలు అందజేశారు.

**యాగంటిలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలుః**

కార్తీక తొలి సోమవారం సందర్భంగా పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆయన సతీమణి కాటసాని ఉమా మహేశ్వరమ్మలు స్వామివారిని దర్శించుకొని అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణ అధికారి పాండురంగారెడ్డి ఆలయ సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలిక దర్శనం అనంతరం శాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

**ఎస్ కొత్తూరులో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పూజలుః**

కార్తీక తొలి సోమవారం సందర్భంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు వేకువజామున పాణ్యం మండలం ఎస్ కొత్తూరు శ్రీవల్లి సుబ్రమణేశ్వరస్వామివార్లను దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. వారికి ఆలయ ఈవో రామకృష్ణ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఆలయ అర్చకులచే తీర్థప్రసాదాలు, వేదపండితుల ఆశీర్వచనాలు అందజేశారు.



# విలేకరుల పై ఎస్ఐ శ్రీనివాసులు దురుసుతనం

**: డిఎస్పీ కు పిర్యాదు చేసిన ఏపీయుడబ్లుజె నాయకులు**


**ఎమ్మిగనూరు. అక్టోబర్27 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు నియోజకవర్గ విలేకరుల పట్ల పట్టణ ఎస్ఐ శ్రీనివాసులు దురుసుగా వ్యవహరించిన తీరు సరైంది కాదని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షుడు బి శ్రీనివాస నాయుడు,తాలుక ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ అధ్యక్షుడు జిబి పరమేశ్వర అభ్యంతరం వ్యక్తం చేశారు. సోమవారం ఎమ్మిగనూరు డిఎస్పీ ఎన్ భార్గవి మర్రివాడ ను కలిసి ఎస్ఐ శ్రీనివాసులు పై పిర్యాదు చేశారు. అక్టోబర్ 25 వ తేదీన ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో విలేకరులు పరమేశ్వర, తిరుమల వెంకటేష్ పని నిమిత్తం ఎస్ఐ శ్రీనివాసులు వద్దకు వెళ్లారు. ఎస్ఐ శ్రీనివాసులు విలేకరుల వ్యవస్థ పట్ల అవమానకరంగా లెక్కలేనివిధంగా మాట్లాడాతూ మీరు ఏవరూ స్టేషన్ కి రావడానికి మీకేమైనా కొమ్ములు ఉన్నాయా ? మీరు వస్తె పనులు చేయాలా అంటూ వారిపై చిందులు వేశారు. ఇలాంటి తీరు జర్నలిజం వ్యవస్థకు అవమానకరంగా భావిస్తున్నామన్నారు. ఎస్ఐ శ్రీనివాసులు పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన డిఎస్పీ భార్గవి మాట్లాడుతూ మీరు చెప్పిన వివరాలను విచారించి ఎస్ఐ శ్రీనివాసులు ను విచారించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఎస్ఐ లు అందుబాటులో లేరు. 3 రోజులలో మీసమస్యను పరిష్కారం చేస్తాంన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్లుజె నాయకులు ఉస్మాన్, మాగ్బుల్ , రాష్ట్ర సమితి సభ్యులు భీమన్న, జిల్లా సహాయ కార్యదర్శి నూర్ అహమ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్ , వి రామ కృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఈరన్న, నాయకులు శివ, ఆవుల శ్రీనివాసులు, తిరుమల వెంకటేష్, రవికుమార్, బాలాజీ, గాజుల వెంకటేష్, హరి, ఎల్లయ్య ఆచారి, బనవాసి ఈరన్న, లక్ష్మన్న, రాజు, రహ్మాన్, సునీల్ , రంగన్న, ప్రసాద్, మహానంది. పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శ్రీ దుర్గా భోగేశ్వర క్షేత్రం

**– కార్తీక దీపాలు వెలిగించి స్వామివారిని దర్శించుకున్న భక్తులు**

**గడివేముల, అక్టోబరు27, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలో దక్షిణ కాశీగా పేరుపొందిన శ్రీ దుర్గా భోగేశ్వర క్షేత్రంలో కార్తీకమాసం మొదటి సోమవారం పురస్కరించుకుని భక్తులు మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని పంచ కోనేరులో స్నానమాచరించి కార్తీక దీపాలు వెలిగించి, శ్రీ దుర్గా సమేత భోగేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. అలాగే దర్శనార్థం వచ్చిన భక్తులకు ఆర్యవైశ్య నిత్యాన్న సత్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే కాశిరెడ్డి నాయనసత్రంలో భక్తులకు భోజన వసతిని కల్పించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్యాంసుందర్‌శర్మ, గిరిధర్‌శర్మ, ఆలయ ఈవో ఎల్.రామానుజన్, ఆలయ చైర్మన్ కంది శ్రీనివాసులు, ఆలయ ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది రమణ తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌జైల్ ను తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి



**నందికొట్కూరు, అక్టోబరు 17,ప్రభాతవార్త:** పట్టణంలోని సబ్‌జైల్‌ను సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయాసేవా సంఘం అధ్యక్షురాలు ఏ.శోభారాణి సోమవారం అకస్మిక తనిఖకీ చేశారు.ఈ సంధర్భంగా జడ్జి జైలులో ముద్దాయిలకు అందుతున్న ఆహారం, వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశీలించి శుభ్రత పాటించాలన్నారు. న్యాయవాదిని పెట్టుకోలేని వారికి ఉచిత న్యాయ వాదిని ఏర్పాటు చేస్తామని, ఏమైన సందేహాలు ఉంటే తెలపాలన్నారు. 70 ఏళ్ళు పై బడిన వారు ఉన్నారా అని ఆరా తీసారు. ఆన్‌లైన్ నెంబరు 15100 ద్వారా కూడా తమకు ఫిర్యాదు చేసుకోవచ్చునని జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరిండెంట్ కె,రఘునాథ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**– డిఎస్పీ ప్రమోద్**



**ఆళ్లగడ్డ, అక్టోబరు 27, ప్రభాతవార్తః** రక్తదానం ప్రాణదానంతో సమానమని పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత ్సవాల సందర ్భంగా రక్తదానం చేసి ప్రమాదాతలు కావాలని ఆళ్లగడ్డ డిఎస్పీ కె ప్రమోద్ కె ప్రమోద్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత ్సవాల్లో భాగంగా సోమవారం ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో మెగా రక్తదానం శిబిరం నిర ్వహించారు. ముందుగా డిఎస్పీ ప్రమోద్ రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. అనంతరం పట్టణ సిఐ యుగంధర్, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలతో పాటు పోలీస్ సిబ్బంది కలిసి 27 మంది, యువత, ప్రజలు 79 మంది మొత్తం 106 మంది రక్తదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అపదలో ఉన్నవారి కోసం ప్రతిఒక్కరు రక్తదానం చేసి కొందరి ప్రాణాలు నిలిపేందుకైనా సహకారం అందించాలన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత ్సవాలు విజయవంతంగా నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ అదేశాల మేరకు నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంను ప్రజలందరి సహకారంతో విజయవంతం చేయడం జరిగిందన్నారు. కార ్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన స్టేట్ రెడ్‌క్రాస్ సొసైటి సిబ్బందికి, ప్రజలకు ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.